సోమవారం । తెలంగాణ
20 జులై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## వానలు కురవాలని పూజలు..





**పాలేరు జూలై 18(నినాదం)** వనాలు కురవాలని .....పంటలు పండాలని మండల కేంద్రంలో ఆదివారం సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ఆధ్వరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. గ్రామంలో ఎలాంటి విపత్తులు రాకుండాప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని.. పాడి పంటలతో సిరిసంపదలతో ఉండాలని కోరుతూ బోడ్రాయి కి జలాబిషేకం చేశారు. మహిళలు ఆటా.,. పాటలతో సందడి చేశారు. గ్రామస్తులు పెద్ద త్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మేజర్ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి మాట్లాడారు....వనాలు లేక ఇబ్బందులు పడుతున్న కరువు పరిస్థితులలో గ్రామానికి ఎలాంటి చెడు జరగకుండా మంచి జరగాలని శాంతి పూజలు చేయటం ఆనవాయితీ అన్నారు. అందుకే గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు చింతమళ్ల చిందు. మాదాసు సుజాత, గడ్డం చంద్రకళ, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్లస్థలాలపై మంత్రి పొంగులేటికి వినతి





**లక్ష్మీదేవిపల్లి, జూలై 19 (నినాదం)**: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి మండలాల్లో పనిచేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆదివారం జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. జిల్లా పర్యటనలో భాగంగా చుంచుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి, ఎన్నో ఏళ్లుగా ఇళ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు సొంత ఇల్లు కూడా లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. గతంలో రామవరం వంతెన సమీపంలో 10 ఎకరాల స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్లస్థలాల కోసం కేటాయించినప్పటికీ, కొన్ని అనివార్య కారణాలతో ఆ ప్రక్రియ నిలిచిపోయిందని గుర్తు చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరితగతిన ఇళ్లస్థలాలు కేటాయించి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన వారిలో కల్లోజి శ్రీనివాస్, వీరు నాయక్, వట్టికొండ రవి, నాగచంద్ర, ప్రవీణ్, పాపారావు, పురం శ్రీనివాస్, తారక్, రాజేందర్, మురళీకృష్ణ, సురేందర్,బాబు, షఫి, దశరథ్ రజువా, ఎ. మనోజ్ కుమార్, ఎన్. రాజేష్, దుర్గ, ఎం. రాజేష్, సురేష్, రవి, సూరి,నాగేశ్వరరావు, సంతోష్, నరేష్, పురుషోత్తం, నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

శాంతియుత... పోరాటాల ద్వారానే

## డంపింగ్ యార్డ్ తొలగింపు సాధ్యం.

**డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని కోరుతూ మహా పాదయాత్రలు.**

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రవీంద్రనాయక్.**



**జవహర్ నగర్, జూలై 19 (నినాదం):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ రాంకీ డంపింగ్ యార్డ్ ఎత్తివేతే లక్ష్యంగా డంపింగ్ యార్డ్ ఎత్తివేత పరిష్కారం కొరకు రాజీలేని ప్రజా పోరాటాల ద్వారానే సాధ్యమని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రవీంద్ర నాయక్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ ఆధ్వర్యంలో 9వ రోజున పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ నేత బిర్రు ఏక స్వామి అధ్యక్షతన బండ్లగూడ అహ్మద్గూడ టు బిహెచ్కె ఫేస్ 1 పోరాట కమిటీ కన్వీనర్ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్మన్ షేక్షావలి కన్వీనర్ ఉమా మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముక్కుపుటాలను అదరగొట్టే దుర్వాసనలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని డంపింగ్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతిని చెప్పుకోలేని రకరకాల చర్మ వ్యాధులతో పాటు మహిళలు బాలబాలికలలో రక్తహీనత క్యాన్సర్ కిడ్నీలు శ్వాస కోస వ్యాధులు మైగ్రేన్ లాంటి తలనొప్పులతో మానసిక శారీరక సమస్యలతో తల్లడిల్లుతున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఓటు బ్యాంకు రాజకీయాలకు ఉపయోగించుకొని వారి ఆరోగ్య భద్రతను జీవన మనుగడను దెబ్బతీస్తూ తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రతిఘటించాలని తెలిపారు. ఇప్పటికైనా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26వ తేదీన పర్యావరణ పరిరక్షణ డంపింగ్ యార్డ్ సమస్యపై జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం సదానందం, స్వరూప, లక్ష్మీబాయి, శివ బాబు, మల్లేష్, సింగారయ్య గౌడ్, జయసుధ, ఫాతిమా, వేణు, యాదగిరి, పెరక సునీత, చంద్రమౌళి, నిర్మల, వెంకటేష్, సుక్క దయానంద్, అరుణ్ కుమార్, శ్రీహరి, జాఫర్, కొండ అప్పారావు, విజయరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం అభివృద్ధి కి ఎల్లప్పుడూ ముందుంటా

**కాంగ్రెస్ నాయకులు సిహెచ్ కపిలేశ్వర్**

**దేవాలయం అభివృద్ధి కి 50 వేలును కమిటీ సభ్యులకు అందజేశిన కాంగ్రెస్ నాయకులు సిహెచ్ కపిలేశ్వర్**



**మల్కాజిగిరి, జులై 19(నినాదం):** మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు కాకతీయ నగర్ (187) డివిజన్ లోని శ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయంను సందర్శించి, దేవాలయం అభివృద్ధి కొరకు తన వంతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కపిలేశ్వర్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సభ్యులతో కలిసి రూ. 50 వేల దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కపిల్ మాట్లాడుతూ అమ్మ వారి దేవాలయ అభివృద్ధి కి ఎప్పుడు ముందుంటానని, ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఇంచార్జి లక్ష్మీకాంత్ రెడ్డి, మల్కాజిగిరి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బికే శ్రీనివాస్, కాంగ్రెస్ కాకతీయ నగర్ డివిజన్ అధ్యక్షులు యూసుఫ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు యాదవ్, సీనియర్ నాయకులు గిరి యాదవ్, బుల్లెట్ శ్రీను, ఎంఏ రహీం, సతీష్, శ్రీకాంత్, బి శ్రీనివాస్ గౌడ్, పి కుమార్, నయీమ్, మహమ్మద్ అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్టు రోడ్డుపై గుంతల రాజ్యం.
# వాహనదారులకు నరకయాతన

**24 గంటల్లో మరమ్మతులు చేయకపోతే ఆందోళన: మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్**



**తొగుట, జూలై 19 నినాదం:** సిద్దిపేట ప్రధాన రహదారిలో మెట్టు వద్ద రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారి వాహనదారులకు నిత్యం నరకయాతనగా మారిందని మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం ఆ మార్గంలో ప్రయాణిస్తూ గుంతల్లో ఇరుక్కొని వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృశ్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ డీఈ వెంకటేశంతో ఫోన్‌లో మాట్లాడిన ఫారూక్ హుస్సేన్, గుంతలను వెంటనే పూడ్చి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ప్రజలు ఇంతటి ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ రహదారిపై ప్రయాణిస్తూ కూడా పట్టించుకోకపోవడం బాధాకరమని విమర్శించారు. 24 గంటల్లో రోడ్డు మరమ్మతులు పూర్తి చేయకపోతే ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతాం" అని ఆయన హెచ్చరించారు. దీనికి స్పందించిన ఆర్ అండ్ బీ అధికారి వెంకటేశం, వెంటనే మరమ్మతు పనులు చేపట్టి రహదారిని ప్రయాణానికి అనుకూలంగా మారుస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా, చందాపూర్ గ్రామానికి చెందిన ఆత్మకూరు రాజశేఖర్. బ్రిడ్జి సమీపంలో ద్విచక్ర వాహనం నుంచి జారి పడడంతో స్పృహ కోల్పోయాడు. అక్కడే ఉన్న ఫారూక్ హుస్సేన్ వెంటనే స్పందించి సి పి ఆర్ చేయడంతో స్పృహ లోకి వొచ్చాడు..అనంతరం కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మానవతా స్పందనను స్థానికులు అభినందించారు.

## ప్రజాహితం కోసం జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్త కథనాలు రాయాలి

**-ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేదే నిజమైన జర్నలిజం.. -వనపర్తి జిల్లాలో ఉన్న జర్నలిస్టులు నా ఆత్మీయులు...**

**-రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేనా రెడ్డి**







**వనపర్తి ప్రతినిధి, జూలై 19 (నినాదం) :** పజాస్వామ్యంలో జర్నలిస్టులుప్రజాహితం కోసం నిష్పక్షపాతంగా వార్త కథనాలు రాసి ప్రజల విశ్వాసాన్నినిలబెట్టుకునేదే నిజమైన జర్నలిజం అని డీసీసీ చీఫ్, రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేనా రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాదులోని నాంపల్లిలో మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు వృత్తినైపుణ్యాలను మరింత మెరుగుపర్చేందుకు రెండు రోజుల శిక్షణా తరగతులనునిర్వహించారు. మొదటిరోజు జరిగిన తరగతులను రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ స్పోర్ట్స్అథారిటీ చైర్మన్ కె. శివ సేనా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాకొత్త కాపు శివ సేనా రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు మారుతున్న కాలానికిఅనుగుణంగా తమ వృత్తి నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని, ప్రజలవిశ్వాసాన్ని నిలబెట్టే నిష్పక్షపాత, బాధ్యతాయుతమైన జర్నలిజాన్నిఆచరించాలని పిలుపునిచ్చారు. మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక పరిణామాలు, డిజిటల్ మీడియా విస్తరణ, సామాజిక మాధ్యమాల ప్రభావం నేపథ్యంలో జర్నలిస్టులు నిరంతరం తమ వృత్తినైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. రాజకీయ, అధికార ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వాస్తవాలను నిర్భయంగావెలుగులోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఫేక్ న్యూస్ వ్యాప్తి పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వాస్తవ నిర్ధారణ (ఫ్యాక్ట్ చెకింగ్),నైతిక విలువలు, విశ్వసనీయతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా, యూట్యూబ్ వేదికల్లో పనిచేసేజర్నలిస్టుల్లోనూ విశేష ప్రతిభ ఉందని, నిజాయితీతో పనిచేసే వారికిగుర్తింపు తప్పకుండా లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం వనపర్తిజర్నలిస్టులు నా ఆత్మబంధువులని, ఆత్మీయులని అభివర్ణించారు. ప్రెస్అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిజం వృత్తికి నిరంతరఅధ్యయనం అవసరమని పేర్కొన్నారు. ఎంతటి అనుభవం ఉన్నప్పటికీ మారుతున్నకాలానికి అనుగుణంగా కొత్త పరిజ్ఞానం, సాంకేతికత, చట్టాలు, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణజర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగామీడియా అకాడమీ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈశిక్షణా కార్యక్రమాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ప్రజలకు ఉపయోగపడే బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈశిక్షణా శిబిరంలో సీనియర్ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, మార్కండేయ, సుధాకర్ రెడ్డి, గోవింద్ రెడ్డి డిజిటల్ జర్నలిజం, సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ), మీడియా నైతిక విలువలు, సమకాలీన జర్నలిజం అంశాలపై అవగాహనకల్పించారు. ఇతర నిపుణులు జర్నలిజంలో వృత్తి నైతిక విలువలు, వార్తా రచనలోప్రమాణాలు, డిజిటల్ యుగంలో జర్నలిస్టులు అనుసరించాల్సిన బాధ్యతలు, మానవఅక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరి నిర్మూలన, బాధితులపునరావాసంలో మీడియా పోషించాల్సిన పాత్రపై సమగ్రంగా వివరించారు. శిబిరంలో సామాజిక సందేశంతో రూపొందిన "నెరవేరిన కల" ఫీచర్‌చిత్రాన్ని ప్రదర్శించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల జర్నలిస్టులకు అకాడమీ నిర్వహించే రెండు రోజులశిక్షణా శిబిరాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని తమ వృత్తినైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, సీనియర్ జర్నలిస్టులు, వనపర్తి జిల్లా జర్నలిస్టులు, అధికారులు పాల్గొన్నారు.

## రైతుల పొలాలు లాక్కుంటే చూస్తూ ఊరుకోం: పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హెచ్చరిక

**లి బహదూర్‌గూడ బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,**

**లి రెండేళ్లలో మన ప్రభుత్వమే వస్తుంది.. రైతులకు పట్టాలిస్తాం!**



**రాజేంద్రనగర్, జూలై 19 (నినాదం):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్‌గూడలో నిన్న జరిగిన ఘర్షణపై మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఆదివారం బాధితులను వారు స్వయంగా కలిసి పరామర్శించారు. బాధితులకు తాము పూర్తి అండగా ఉంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. అమాయక ప్రజలను నడిరోడ్డుపై పడేశారుబాధితులను పరామర్శించిన అనంతరం సబితా ఇంద్రారెడ్డిమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పట్టాలు ఇవ్వాలని భావించామని గుర్తు చేశారు. కానీ, నమ్మి ఓట్లేసి గెలిపించిన అమాయక ప్రజలను ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తిండి, తిప్పలు లేకుండా నడిరోడ్డుపై కూర్చోబెట్టిందని మండిపడ్డారు.

**బుల్లెట్ రైలు కోసం రైతుల పొలాలు లాక్కోవాలా?**

రైతుల పొలాలు లాక్కుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. "బుల్లెట్ రైలు ప్రాజెక్టు కోసం 650 ఎకరాలు కావాలంటే మరెక్కడైనా తీసుకోవాలి కానీ, రైతుల పొట్ట కొట్టడం ఏంటి? రైతు లేనిదే మనం లేము, ప్రభుత్వాలు రైతుల కష్టాన్ని గుర్తించాలి.

**"రెండేళ్లలో మన ప్రభుత్వమే వస్తుంది.. పట్టాలిస్తాం!**

బాధిత రైతులు ఎవరూ ధైర్యం కోల్పోవద్దని, దిగులు పడాల్సిన అవసరం లేదని సబితా ఇంద్రరెడ్డి ధైర్యం చెప్పారు. రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో మళ్లీ తమ ప్రభుత్వమే (బీఆర్ఎస్) అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూతమ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే బాధిత రైతులకు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పట్టాలు అందజేస్తానని ప్రజల సమక్షంలో ఆయన మాట ఇచ్చారు.రైతులకు అన్యాయం జరుగుతుందంటే ఎంత దూరమైనా వెళ్తామని, బాధితులకు తాను, సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# హనుమకొండలో ఘనంగా ఓబీసీ ఆత్మీయ సన్మాన సభ

**తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ, మేర సహకార సంఘాల కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ సంగ వెంకటారాజంలను సన్మానించిన ఓబీసీ.... ముఖ్యఅతిథులుగా పాల్గొన్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, శాసనసభ ప్రతిపక్షనేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ సారయ్య, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్.**






**హనుమకొండ, జూలై 19, (నినాదం):** హనుమకొండ హంటర్ రోడ్ లోని మాస్టర్ జీ కళాశాల ఆడిటోరియంలో కూడా మాజీచైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షతన ఆదివారం ఆత్మీయసన్మాన సభ జరిగింది. తెలుగు అకాడమీ చైర్మన్ వెంకట నారాయణ, మేరా సహకారసంఘాల కార్పొరేషన్ చైర్మన్ వెంకటరాజం లను సన్మానించి అభినందనలు తెలిపారు. ముఖ్యఅతిథులుగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, శాసనమండలిప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీ సారయ్య, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ లు హాజరయ్యారు. ఈ సభకు పెద్ద సంఖ్యలో బీసీలు, బీసీ ప్రజాప్రతినిధులు,మేధావులు,సామాజికవేత్తలు పాల్గొన్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యంవచ్చినప్పటి నుండి కులాల లెక్క లేదనీ కమిషన్లు చెప్పిన అంశాలను తుంగలోతొక్కారన్నారన్నారు. బీసీల కోసం ఏనాడు ప్రభుత్వాలు లోచించలేదన్నారు.,బీసీలను అణగదొక్కడమేలక్ష్యంగా ఆధిపత్య కులాలు నిచేస్తున్నాయనీవిమర్శించారు. మెజారిటీ బీసీలకు మంత్రిత్వ శాఖ లేకుండా అణచివేస్తున్నారనీవ్యక్తం చేశారు. ఇప్పటికీ బీసీలపై జ్యుడీషియల్ కమిషన్ లేదనీ అట్టడుగువర్గాల నుండి సుప్రీమ్ కోర్టు జడ్జిలు కూడా లేరనీ పేర్కొన్నారు. ఆధిపత్యకులాల, వారసులే ఉన్నత స్థానాల్లో అంటున్నారని తెలిపారు. గ్లోబలైజేషన్ కారణంగా నష్టపోయింది బీసీ కులాలే నని 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఏకగ్రీవంగా ఆమోదంపొందిందన్నారు. ఆర్డినెన్సు వచ్చినా, బీసీలకు ఒరిగింది ఏంలేదన్నారు. క్రీమ్ లేయర్ పేరుతో బీసీలకు మరింత అన్యాయం చేస్తున్నారనీ ఆయనఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ మనకుఅనుకూలంగా లేవనీ పేర్కొన్నారు. ఉధృతంగా పోరాటం చేస్తేనే బీసీలకురాజ్యాధికారం సాధ్యమవుతుందనిపల్లె నుండి డిల్లీ వరకు బీసీ పోరాట సెగ తగలాలనీ ఆయనపిలుపునిచ్చారు. సంఘటిత కార్యాచరణతో ముందుకు వెళ్దామని బండా ప్రకాష్పిలుపునిచ్చారు. శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండమధుసూదనాచారి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఆధిపత్య కులాలేశాసిస్తున్నాయనీ,రాజ్యాధికారం, డబ్బు ఆధిపత్య కులాల చేతుల్లోఉన్నాయన్నారు. బీసీలను అనగదొక్కే భయంకరమైన కుట్ర జరుగుతోందనీ బీసీలహక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీ రాజ్యాధికారపోరాటానికి నా పూర్తి సహకారం ఉంటుందన్నారు. బీసీలు ఒకే శక్తిగా మారితేఆత్మగౌరవంతో బతకొచ్చునని 119 అసెంబ్లీ, 40 మండలి, 26 పార్లమెంట్, 33జిల్లా పరిషత్, 50 కార్పొరేషన్ చైర్మన్లలో సత్తాచాటుదామని సిరికొండ మధుసూదనాచారి ఇష్టం చేశారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ బీసీనేతలు ఒకే వేదికపైకి రావాలన్నారు. రాజకీయాల్లో యువత ముందుండాలనీ వచ్చేస్థానిక ఎన్నికల్లో బీసీలు అడుగు వేస్తేనే శాసనసభ ఎన్నికల్లో మంచిఫలితాలు వస్తాయనీ సారయ్య అన్నారు. మాజీ కూడా చైర్మన్, ఓబీసీచైర్మన్,సభాధ్యక్షులు సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోవచ్చిన చైతన్యాన్ని ఇక్కడి బీసీలు అచరించాలన్నారు. తెలంగాణలో బీసీమూమెంట్ తీసుకొస్తేనే మన బతుకులు మారుతాయన్నారు. బానిస సంకెళ్లుతెంచుకోవాలంటే బీసీలు ఐక్యమైతే రాబోయే రాజ్యాధికారంలో బీసీలుముందుంటారన్నారు. ఓట్లు మనవి అయినప్పుడు సీట్లు మనవి ఎందుకు మీ ఆయన ప్రశ్నించారు. తమిళనాడులో 160 నుండి 170 మంది బీసీఎమ్మెల్యేలు ఉన్నారనీతెలిపారు. అందుకు తమిళనాడు రాష్ట్ర బీసీలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బీసీలంతా కలిసి పోరాడితే ఏదైనా అసాధ్యమైన పని కాదనీ సుందర్ రాజ్ యాదవ్అన్నారు. సన్మాన గ్రహీత తెలుగు అకాడమీ చైర్మన్, కూరపాటి వెంకటనారాయణ గారుమాట్లాడుతూ బీసీ ఉద్యమంబలపడుతోందన్నారు. ఇన్నాళ్ళూ బీసీల అనైక్యతేఅగ్రకులాల ఆధిపత్యం బలమైందని,అగ్రకుల పార్టీల ఎజెండాలు బీసీలు మోయాల్సివస్తోందన్నారు. ఏ పార్టీలో ఉన్నా మన బీసీ అజెండా కోసం పోరాడాలన్నారు. మూడేళ్లుగా బీసీ నినాదం బలంగా వినిపిస్తోందనీ వచ్చే ఎన్నికలు బీసీఎజెండాగా నడుస్తాయన్నారు.. బీసీ ఐడియాలజీ తో ముందుకెళ్దానన్నారు. వచ్చేఎన్నికల్లో 60 ఎమ్మెల్యే సీట్లు గెలుస్తామని వెంకటనారాయణ ధీమావ్యక్తం చేశారు. అన్నారు. సన్మాన గ్రహీత, మేరా సహకార సంఘాల కార్పొరేషన్లిమిటెడ్ చైర్మన్ సంగ వెంకటరాజం గమాట్లాడుతూ చట్టసభలకు ఆమడ దూరంలో బీసీలు ఉన్నారు. తమిళనాడులో పైసా ఖర్చు పెట్టకుండా విజయ్ సీఎం అయ్యాడన్నారు. అక్కడి బీసీల చైతన్యం తెలంగాణలో రావాలి.. రిజర్వేషన్ల కోసంమనం పోరాడుతున్నాం.. 60శాతం ఉన్న బీసీలము పార్టీలకతీతంగా కలిసిపనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు,ఓబిసి జనరల్ సెక్రెటరీ, ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, బిజెపి నాయకులు డాక్టర్‌కాళీ ప్రసాద్, మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, ఈగ మల్లేశం, గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, వద్నాల నరేందర్, అన్ని కులసంఘాల అధ్యక్షులు,ఓబీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతంపై షర్మిల,

## వంశీచంద్ రెడ్డి కీలక చర్చలు



**ఆమనగల్లు, జూలై 19(నినాదం):** కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలకు కట్టుబడి ఉన్న వంశీచంద్ రెడ్డి, వైఎస్ఆర్ ప్రజా సంక్షేమ దృక్పథం తనకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం, సంస్థాగత నిర్మాణాన్ని విస్తరించడం, డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి కలలను సాకారం చేయడం, రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలనే లక్ష్యంపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. షర్మిల చేస్తున్న కృషిని వంశీచంద్ రెడ్డి అభినందించారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు.

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**గద్వాల బ్యూరో జూలై 19 ( నినాదం ):** 20వ తేదీ ( సోమవారం ) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం 20వ తేదీన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ప్రస్తుత ఎల్ – నినో పరిస్థితులపై చేపట్టాల్సిన ముందస్తు చర్యల పట్ల జిల్లా ఇన్చార్జ్ మరియు వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ. దామోదర రాజనర్సింహ అధ్యక్షతన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించే సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తున్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి ద్వారా తమ సమస్యల పరిష్కారానికి వచ్చే జిల్లా ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురి కాకూడదని తెలియజేశారు.

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ

## ఓటరుగా నమోదు చేసుకోవాలి..

**బీఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు బాబురావు..**



**పాలేరు జూలై 19( నినాదం):** సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని నేలకొండపల్లి మండల బీఎస్పీ అధ్యక్షులు బొడ్డు బాబురావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొడ్డు బాబురావు మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని అలాంటి యువత తప్పనిసరిగా ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొనాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఒకే ఓటు కలిగి ఉండేలా, ప్రతి ఇంటి ఓట్లు ఒకే పోలింగ్ స్టేషన్ లో ఉండే విధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తప్పులు లేని ఓటరు ముసాయిదాను రూపొందించు కునేందుకు ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారం అవసరమని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. ఎస్ఐఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఓటరుగా నమోదు చేసుకోవడం మన బాధ్యతగా గుర్తించాలని అన్నారు. ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నేటి యువత దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తులని అందువల్ల 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకుని, మన ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములు కావాలని అన్నారు. ఎస్ఐఆర్ 2026 లో భాగంగా కొత్తగా ఓటుహక్కు సాధించిన యువతకు బాబురావు అభినందనలు తెలిపారు.

సోమవారం । తెలంగాణ
20 జులై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామాకు టిఆర్పి పార్టీ డిమాండ్



**నారాయణ పేట ప్రతినిధి, జులై 19, (నినాదం):** ఆదివారం నాడు నారాయణ పేట జిల్లా కేంద్రంలో, తీన్మార్ మల్లన్న, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ధర్నా ర్యాలీ చేపట్టారు. రాష్ట్ర అధినేత పిలుపు మేరకు నారాయణ పేట జిల్లా టి ఆర్ పి పార్టీ ఆధ్వర్యంలో దేశంలో నీట్ ప్రవేశ పరీక్షల్లో అవకతవకలు జరిగిన విషయంలో ఎన్ టి ఎ (చీూా) రద్దు చేయాలని అలాగే దీనికి ప్రధాన కారకుడైన కేంద్ర విద్యా శాఖ మాత్యులు ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దేశంలో విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని ఉద్దేశంతో, దేశ రాజధాని జంతర్ మంతర్ దగ్గర సోనం వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టగా అట్టి దీక్షను కేంద్ర ప్రభుత్వం భగ్నం చేసిందని, అలాగే అదే శిబిరంలో అభిజీత్ దీపకే, కాక్రోచ్ జనతా పార్టీ అధ్యక్షుడు ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా నారాయణ పేట జిల్లా కేంద్రంలో నర్సిరెడ్డి చౌరస్తా నుండి వీరసావర్కర్ చౌరస్తా వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలతో పాటు స్థానిక విద్యార్థులతో కలిసి సంఘీభావ ర్యాలీ చేపట్టారు. ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీదింటి శివవీర్, జిల్లా అధ్యక్షుడు మడివాల కృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు కొమ్మూరు రమేష్, యువజన విభాగ అధ్యక్షుడు కే. రఘు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగస్టు 2న ఊర పండుగ

... జులై 30న బండారు కార్యక్రమం



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 19 (నినాదం) :** ఇందూరు నగరం మొత్తం ఏకమై నిర్వహించే అతి పెద్ద సాంస్కృతిక వేడుక అయిన ఊర పండుగను ఈ ఏడాది కూడా నగర ప్రజలందరి సహకారంతో వైభవంగా నిర్వహించనున్నట్లు సర్వసమాజ్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ తెలిపారు. ఆగస్టు 2న జరగనున్న ఊర పండుగ ఏర్పాట్లపై ఆదివారం సిర్నాపల్లి గడిలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఊర పండుగ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభించినట్లు చెప్పారు. పండుగలో భాగంగా జులై 30న సంప్రదాయబద్ధంగా బండారు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా నగరంలోని అన్ని కుల సంఘాలు, సామాజిక సంస్థలు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అత్యంత వైభవంగా ఊర పండుగను నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నగరంలో పెరుగుతున్న భూకబ్జాల అంశంపై కూడా చర్చించారు. ముఖ్యంగా దేవాలయాల భూములను ఆక్రమిస్తున్న వారిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆలయ ఆస్తులను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని తీర్మానించారు. దేవాలయాల భూముల సంరక్షణ కోసం సర్వసమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఎండల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సమావేశంలో సర్వసమాజ్ కమిటీ కన్వీనర్ రామర్తి గంగాధర్, కో-కన్వీనర్ ఆదే ప్రవీణ్, అంతి రెడ్డి సుదన్, తొండూరు అశోక్, బంటు బలరాం, భక్త వత్సలం, సత్యపాల్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'రిజర్వేషన్ డే' పోస్టర్ ఆవిష్కరణ

**విజయవంతం చేయాలని కోదండరాం పిలుపు**



**భీమదేవరపల్లి, జులై 19 (నినాదం):** హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జులై 26, 2026 (ఆదివారం) ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న "రిజర్వేషన్ డే" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామ ప్రజా గ్రంథాలయం వద్ద రిజర్వేషన్ డే పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ వాదులు, ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘం బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ కదిరే కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, భారతదేశంలోనే తొలిసారిగా 1902లో తన కొల్లాపూర్ సంస్థానంలో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన మహనీయుడు ఛత్రపతి సాహు మహారాజ్ అని కొనియాడారు. సాహు మహారాజ్ స్ఫూర్తితో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించారని పేర్కొన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లను క్రమంగా బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపిస్తూ, వాటి పరిరక్షణ కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ ద్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాశ్, వేముల జగదీష్, గౌడుగు వజ్రమ్మ, జయ, మహమ్మద్ రషీద్ తదితర ప్రజా సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి – – డాక్టర్ చీకటి భారవి

### నిరంతర వైద్య సేవలో బోడేపూడి వైద్య శిబిరం

### 132వ నెల విజయవంతంగా వైద్య శిబిరం




**వైరా, జులై 19( నినాదం):** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి సూచించారు. స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి భవనంలో ప్రతి నెల మూడవ ఆదివారం నిర్వహించే బోడేపూడి వైద్య శిబిరాన్ని 132వ నెల విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను 100 రూపాయలకు అందిస్తున్నారు. బోడేపూడి వైద్య శిబిరంలో ప్రతి నెల వందల సంఖ్యలో పేద ప్రజలు ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారు. ఆదివారం వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, జి. రమణారెడ్డి బృందం ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ షుగర్ పేషెంట్లు ప్రధానంగా తక్కువ కార్బోహైడ్రేట్లు, ఎక్కువ ఫైబర్ ఉన్న ఆహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని, ప్రతి రోజు తప్పకుండా 30 నిమిషాలు వాకింగ్ చేయాలని, ఒత్తిడి లేని జీవితం గడపాలని తెలిపారు. బిపి, సుగర్ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిరోజు కాచి చల్లార్చి మంచినీరు తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి వైద్య శిబిరం వాలంటీర్లు భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్, బొంతు సమత, మాదినేని రజిని, కంభంపాటి సత్యనారాయణ, మోదుగు నాగరాణి, షేక్ నాగుల్ పాషా, గుడిమెట్ల వెంకట రోషన్, ఐలూరి శ్రీనివాసరెడ్డి, మల్లెంపాటి ప్రసాదరావు, హరి వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో: సీజనల్ వ్యాధుల పట్ల సూచనలిస్తున్న డాక్టర్ చీకటి భారవి.

# మెడికల్ బోర్డుల నిర్వహణలో వైఫల్యం

కార్మికులను దుఃఖసాగరంలో నెట్టిన కూటమి యూనియన్లు.. -- టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ ఆగ్రహం




**కొత్తగూడెం, జులై19(నినాదం):** సింగరేణిలో కార్మికుల సంక్షేమాన్ని పక్కనబెట్టి, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ యూనియన్లు అబద్ధపు ప్రచారాలతో సంకలు ఎగరేస్తున్నాయని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ తీవ్రంగా విమర్శించారు. కొత్తగూడెం కార్పొరేట్ టీబీజీకేఎస్ ఆఫీసులో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు.

**నాడు రెండు.. నేడు ఒక్కటీ లేదు!**

గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏడాదికి రెండు మెడికల్ బోర్డులను నిరంతరాయంగా నిర్వహించేవారమని కాపు కృష్ణ గుర్తుచేశారు. తాము అధికారంలోకి వస్తే ఏటా మూడు బోర్డులు నిర్వహిస్తామని నమ్మబలికిన ప్రస్తుత పాలకులు, గెలిచిన యూనియన్లు.. గత 17 నెలలుగా ఒక్క బోర్డు కూడా నిర్వహించకుండా కాలయాపన చేశారని మండిపడ్డారు. ఇటీవల మొక్కుబడిగా నిర్వహించిన మెడికల్ బోర్డు సింగరేణి కార్మికులను తీవ్ర దుఃఖ సాగరంలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**అన్‌ఫిట్ శాతం భారీగా తగ్గింపు: కార్మికులకు ద్రోహం**

గతంలో టీబీజీకేఎస్ హయాంలో జరిగిన మెడికల్ బోర్డుల్లో 200 నుండి 250 మంది కార్మికులను పిలిస్తే.. అందులో 80% నుండి 90% మందిని అన్‌ఫిట్ చేసి వారి కుటుంబాలకు న్యాయం చేసేవాళ్లమని తెలిపారు. కానీ, 17 నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ప్రస్తుత కూటమి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బోర్డులో కేవలం 20% మందిని మాత్రమే అన్‌ఫిట్ చేయడం దారుణమన్నారు. ఇది ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని, గెలిచిన యూనియన్ల చేతకానితనమేనని దుయ్యబట్టారు. మైనింగ్ స్టాఫ్‌కు, టెక్నీషియన్లకు సూటబుల్ జాబ్స్ ఇప్పిస్తున్నామని గొప్పలు చెప్పుకున్న ఏఐటీయూసీ నాయకులు.. ఈ బోర్డులో కార్మికులకు కేవలం "ఫిట్ ఫర్ జనరల్ అసిస్టెంట్" అని ఇవ్వడంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**తాడిచర్ల బ్లాక్ లీజుపై కాంగ్రెస్, బీజేపీల డ్రామాలు**

సింగరేణికి తాడిచర్ల-2 బ్లాక్ లీజు ఇవ్వడం తమ ఘనతేనని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని, కనీసం ఆ ప్రకటనలో సింగరేణి సీఎండీ ఫోటో కూడా పెట్టకుండా రాజకీయం చేస్తోందని విమర్శించారు. మరోవైపు, 2013 నుండి ప్రాసెస్ లో ఉన్న విషయాన్ని తామే ఇచ్చామంటూ బీజేపీ ప్రభుత్వం కూడా డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. నామినేటెడ్ పద్ధతిలో కోయగూడెం ఓసి-3, సత్తుపల్లి ఓసి-3, మణుగూరు డిప్ సైడ్ బ్లాక్, శ్రావణపల్లితో పాటు ప్రస్తుతం వేలంలో పెట్టిన 17 బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించి వారి నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ విలేకరుల సమావేశంలో టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పూసల వీరభద్రం, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సంయుక్త కార్యదర్శి వశికర్ల కిరణ్, సెంట్రల్ కమిటీ మెంబర్ కాగితం విజయ్ కుమార్ తో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెట్రోల్ దాడి ఘటనలో అడప మహేష్ మృతి

మధ్యవర్తితో మద్యం తాగిస్తానని తీసుకువచ్చిన మహేష్‌ను పెట్రోల్ పోసి నిప్పంటించిన రౌడీ షీటర్ పత్రి కుమార్,

వీడియోలో వైరల్ అవుతున్న మహేష్.. చివరి వాంగ్మూలంలో క్రిమినల్ కుమార్ ను పోలీసులు ఎందుకు ఎన్కౌంటర్ చేయలేదని ప్రశ్నించిన మహేష్




విలవిల్లాడుతున్న మహేష్

**హనుమకొండ, జులై 19, (నినాదం):** వరంగల్ లేబర్ కాలనీ సమీపంలో ఉన్న కోటిలింగాల ప్రాంతంలో శనివారం ఇద్దరు కాంగ్రెస్ నాయకులు పత్రి కుమార్, అడప మహేష్ మధ్యలో జరిగిన సంఘర్షణలో కుమార్, మహేష్ పై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ ఘటనలో మహేష్ తీవ్రంగా కాలిన గాయాలతో నేల కూలిపోయాడు. ఘటనను చూసిన స్థానికులు బాధితుడు మహేష్‌ను ఎన్టీఆర్ నగర్ కు తీసుకువచ్చారు. చికిత్స నిమిత్తం వెంటనే వరంగల్ ఎంజీఎం కు తరలించారు. ఎంజీఎం లో పరిస్థితి విషమించడంతో మహేష్‌ను హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూనే మహేష్ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందాడు.

అసలు ఏం జరిగింది. ఎనుమాముల ఎన్టీఆర్ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ మాజీ అధ్యక్షుడు, మీడియా ప్రతినిధి అడప మహేష్, పత్రి కుమార్ లు ఇద్దరు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే పాత కక్షల నేపథ్యంలో అడప మహేష్ ను అంతం చేయాలనే దురుద్దేశంతోనే కుమార్ తన స్నేహితుడైన జన్ను మధును ఆయుధంగా ఉపయోగించుకున్నాడు. అందులో భాగంగానే శనివారం మహేష్‌ను మద్యం సేవిస్తామని తనతో రావాలని కోటిలింగాల ఆలయ సమీపంలోకి తీసుకువెళ్లాడు. అయితే మహేష్ ఆ ప్రాంతాన్ని చూసి ఈ ప్రాంతం భయంగా ఉందని పేర్కొన్నాడు. అయినప్పటికీ కన్ను మధు ఏమి కాదులే నేనున్నానని ధైర్యంగా ఉండమని మద్యం సేవించాలని కోరాడు. మాటువేసి అక్కడే ఉన్న నిధితుడు పత్రి కుమార్ మహేష్‌ను సమీపించి తనతో తెచ్చుకున్న పెట్రోల్ ను ఒక చేత్తో వెనుక పట్టుకొని మరో పక్క ఎమ్మెల్యే ప్రస్తావన తీసుకువస్తూ నా గురించి ఎమ్మెల్యేకు ఏమి చెప్పావంటూ నిలదీశాడు. దీంతో మహేష్,విషయాన్ని వివరించే సమయంలోనే మహేష్ దగ్గర ఉన్న ఫోన్ను లాక్కొని మాట్లాడుతున్నట్లే నటించి తన వెంట తీసుకువచ్చిన పెట్రోల్ మహేష్ పై పోసి నిప్పట్టించాడు. అప్పటికే 80% కాలిన మహేష్ ని చూసి కుమార్, మధులు ఇద్దరు అక్కడి నుండి పారిపోయారు. కాలిన గాయాలతో ని స్థానికుల చూసి వారి సహాయంతో ఎన్టీఆర్ నగర్కు చేరుకున్నాడు. వార్త తెలిసిన చుట్టు ప్రక్కల వాళ్ళు ఏం జరిగిందని మహేష్ను వివరాలు అడుగుతున్న క్రమంలోనే మహేష్ చెప్పే వాంగ్మూలాన్ని కొందరు వీడియో రికార్డు చేశారు. ప్రస్తుతం ఆ వీడియో రికార్డు వైరల్ గా మారింది. మర్డర్ కేసులో ఉన్న కుమార్ నీ పోలీసులు ఎందుకు ఎన్కౌంటర్ చేయలేదని పోలీసులు అతనిపై చర్యలు తీసుకుంటే నాకు ఈ గతి పట్టేది కాదని తెలుపుతూ వాపోయాడు. నాకు జరిగిన అన్యాయానికి ఇదే చివరి వాంగ్మూలంగా వివరిస్తున్నానని తెలిపాడు. తనకు బ్రతికే ఎటువంటి అవకాశం లేకుండా పోయిందని చావుకు దగ్గరవుతున్నాని నా మృతి వల్ల తన కుటుంబం బజారు పాలు అవుతుందనీ తన చావుకు కారణమైన కుమారుని ఎన్ కౌంటర్ చేయాలని పోలీసులను వేడుకున్నాడు. నా చావు వల్ల నా కుటుంబం బజారున పడుతుందని కాలిన గాయాలతోనే వేడుకున్నాడు. ప్రభుత్వం నా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

**మర్డర్ కేసులో కుమార్**

గతంలో ఎనుమాముల మార్కెట్లో కూలిగా పనిచేసిన సాంబయ్య అనే వ్యక్తిని హత్య చేసిన కేసులు కుమార్ జైలుకు వెళ్లి ఫెర్రోల్ పై బయటికి వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే మళ్లీ మహేష్ పై పెట్రోల్ దాడి ఘటన జరిగిందని పలువురు పేర్కొంటున్నారు. భయాందోళనలో ప్రజలు వరంగల్ కాశిబుగ్గ, ఎనుమాముల ప్రాంతాల మధ్య జీవిస్తున్న ప్రజలు నిత్యం భయభ్రాంతులకు గురి కావాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో శాంతి భద్రతలు లోపించిన కారణంగానే రౌడీషీటర్లు రెచ్చిపోయి చలివిడిగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటున్నారు. రోడ్లపై వెళుతున్న మహిళలపై అసభ్యకరమైన ఇన్ డైరెక్ట్ మాటలతో అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎదురు తిరిగి మాట్లాడితే భౌతిక దాడులు, అవసరమైతే హత్యలు చేసేందుకు కూడా వెనుకాడటం లేదని ప్రజలు వాపుతున్నారు. ఈ క్రమంలోనే రౌడీషీటర్ల సంఖ్య రోజురోజుకు విరిగిపోతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం గంజాయి మత్తులో కొందరు రోడ్లపై వెళుతున్నమహిళలతో అసభ్యకర పదజాలంతో మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని కూడా విమర్శలు విని వస్తున్నాయి. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే గతంలో సాంబయ్య అనే వ్యక్తి మర్డర్ ఇప్పుడు అడప మహేష్ పై జరిగిన పెట్రోల్ దాడి జరిగిందని ప్రజలు విమర్శిస్తున్నారు. సీపీ చొరవ తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసే బాధ్యత పోలీసులపై ఎంతైనా ఉందని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా కోటిలింగాలు. పవిత్ర దేవాలయమైన కోటిలింగాల పరిసర ప్రాంతాలు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. సాయంత్రమైందంటే మందుబాబులు చలివిడిగా మద్యం సేవించి కాలిబాటిలను రోడ్లపై ఉసిరిపారేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలకు వేదిక కొనసాగిస్తున్నారని పలువురు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు ఇలాంటి ప్రాంతాలలో నిఘా పెట్టి ప్రజలకు శాంతిభద్రతలు కల్పించాలని కోరుతున్నారు.

# ఘనంగా హతీరాం బావాజీ జయంతి వేడుకలు

బంజారాల సంస్కృతిని కాపాడుకోవాలి: మేయర్ గణేష్

భోగ్‌బండారోలో పాల్గొన్న శ్రేయాస్ మీడియా సీఈఓ శ్రీనివాసరావు

ప్రత్యేక పూజలు నిర్వహించిన సాధు సంత్‌లు, గిరిజన పూజారులు



**లక్ష్మీదేవిపల్లి జులై 19 (నినాదం):** శ్రీ వెంకటేశ్వరస్వామితో పాచికలు ఆడిన అత్యంత ప్రియమైన భక్తుడు లిహతీరాం బావాజీ 597వ జయంతి వేడుకలనులి బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ బానోత్ వీరునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని లిప్రకృతి ఆశ్రమంలోలి నిర్వహించిన వేడుకలకు లికొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌లి నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గిరిజన పూజారులు, సాధు సంత్‌లు ప్రత్యేక పూజలు, హోమం, భోగ్‌బండారో కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ గణేష్ మాట్లాడుతూ బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి తరానికి మన పూర్వీకుల విశిష్టతను తెలియజేయాలని కోరారు. బంజారాల్లో ఎంతోమంది దైవాంశసంభూతులు ఉన్నారని, వారిని పూజిస్తూ ఆశీస్సులు పొందాలన్నారు. ఈ భోగ్‌బండారో వేడుకల్లో లిశ్రేయాస్ మీడియా సీఈఓ శ్రీనివాసరావులి పాల్గొని పూజా కార్యక్రమాలను ప్రత్యక్షంగా తిలకించారు. బంజారాల సంస్కృతి, సాంప్రదాయాల గురించి సాధు సంత్‌లను గిరిజన పూజారులను అడిగి తెలుసుకున్నారు. లిజగదంబ సేన వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ రాములు మహరాజ్‌లి మాట్లాడుతూ హతీరాం బావాజీ శ్రీ వెంకటేశ్వరస్వామి వారితో అత్యంత సన్నిహితంగా ఉంటూ ఆయనతో పాచికలు ఆడినట్లు చరిత్ర చెబుతుందన్నారు. గతంలో తిరుమల దేవస్థానంలో బంజారాలకు ప్రాధాన్యత ఉండేదని గుర్తుచేశారు. లిజేఏసీ చైర్మన్ వీరూనాయక్‌లి మాట్లాడుతూ ప్రతీ ఏడాది సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహించిన విధంగానే బంజారాలంతా కలిసికట్టుగా ఉంటూ శ్రీ హతీరాం బావాజీ జయంతి వేడుకలను సైతం నిర్వహించుకునేందుకు బంజారాలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. లిభద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ప్రాంగణంలో శ్రీ హతీరాం బావాజీ మఠాన్ని ఏర్పాటు చేసేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలనిలి డిమాండ్ చేశారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ హతీరాం బావాజీ మఠాన్ని కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడుదామన్నారు. వచ్చేనెలలో జరగనున్న తీజ్ వేడుకలకు జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కేశవ్, భద్రు, హనుమంతు, మంచ్యా నాయక్, శంకర్ నాయక్, సర్పంచ్ లైలా, సాధు సంత్‌లు భద్య, శంకర్, బాలు, రమేష్, గురు, లచ్చు, బాలు, సక్రు, మిట్టు, యువశక్తి చంద్రకళ, శివశక్తి సౌజన్య, టిఎస్‌టిటిఎఫ్ నాయకులు బి. రాములు, బి. రమేష్ రాథోడ్, రత్నాకర్, బి. మోహన్, బాలకృష్ణ, బాబులాల్, రవి, చందర్, వీరన్న, మోహన్, నర్సింహా, పీఆర్‌టీయూ నాయకులు బి. భాస్కర్, టి. మోహన్, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకులు జె. బి. బాలు, సేవాలాల్ సేన రైతు సంఘం నాయకులు ధరావత్ కృష్ణ, చందర్, వినోద్, రాకేష్, వెంకన్న, ప్రసాద్, హతీరాం, బీజేపీ జిల్లా నాయకులు సీతారామ, పూన్యా నాయక్, రుక్మిణి, గంగ, సుజాత, మేఘన, సాలీ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓబీసీ మహాసభ ని విజయవంతం చేయాలి

... బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 19 (నినాదం) :** ఆగస్టు 7న బెంగళూరులో నిర్వహించనున్న 11వ జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. ఈ సభ కు సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల్ కమిషన్ సిఫార్సులు అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకుని గత 11 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో ఓబీసీ మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 11వ జాతీయ ఓబీసీ మహాసభను బెంగళూరులో నిర్వహిస్తున్నామని, దేశవ్యాప్తంగా ఉన్న బీసీలు రాజకీయ పార్టీలకు అతీతంగా ఏకమై తమ హక్కుల సాధన కోసం ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని 80 కోట్ల మంది ఓబీసీల సమస్యల పరిష్కారం, వారి రాజకీయ సాధికారతే ఈ మహాసభ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బీసీలందరూ పెద్ద సంఖ్యలో మహాసభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్సా ఆంజనేయులు మాట్లాడుతూ భారతదేశంలో మండల్ కమిషన్ సిఫార్సుల అమలు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ జాతీయ మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బెంగళూరులోని డాక్టర్ మన్మోహన్ సింగ్ సిటీ యూనివర్సిటీ ఆడిటోరియంలో మహాసభ జరగనుందని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి ఆకుల ప్రసాద్ మాట్లాడుతూ, దేశంలోని 29 రాష్ట్రాల నుంచి ఓబీసీ ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీ సంఘాలు, నాయకులు, ప్రతినిధులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, బుస్సా ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, పోల్కం గంగాకిషన్, దర్శనం దేవేందర్, కరిపె రవీందర్, మాడవేడి వినోద్ కుమార్, శ్రీలత, అపర్ణ, చంద్రమోహన్, రిటైర్డ్ ఎంపీడీవో గౌస్ మొహియుద్దీన్, దారం భూమన్న, గంగాధర్, సురేందర్, మహేష్, సత్యనారాయణ, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ బోనాల సందడి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, భక్తుల రద్దీ



**భిక్కనూర్, జులై 19 (నినాదం):** ఆషాఢ మాసం సందర్భంగా భిక్కనూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో బోనాల వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతల ఆలయాలు తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో తలపై బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయాలకు చేరుకుని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు తమ కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, గ్రామ ప్రజల సుఖశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బోనాల సందర్భంగా ఆలయాలను పూలతో అందంగా అలంకరించగా, డప్పు చప్పుళ్లు, సంప్రదాయ వాయిద్యాల నడుమ భక్తి వాతావరణం నెలకొంది.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ రాజుబాబు మృతి



**దమ్మపేట, జులై 19(నినాదం):** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కొమ్ముగూడెం మాజీ సర్పంచ్ సోయం రాజు బాబు ఆదివారం సాయంత్రం గుండెపోటుతో మరణిం చారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ, అందరితో ఎంతో స్నేహపూర్వకంగా మెలిగే మంచి వ్యక్తిగా ఆయనకు నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన మరణవార్త తెలియగానే నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు సంతాపం ప్రకటించారు. రాజుబాబు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ తీవ్ర విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ నాయకులు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

## 21న మంచిర్యాల కు కేటీఆర్ రాక



**మంచిర్యాల, జులై 19(నినాదం):** ఈనెల 21 న మంచిర్యాలలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన ఉంటుందని రాష్ట్ర నాయకులు విజిత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లక్షెట్టిపేట మండలంలోని వాసవి ఫంక్షన్ హాల్ లో రైతు సదస్సు సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో లక్షెట్టిపేట మండలంలో మృతి చెందిన నలుగురి రైతుల కుటుంబాలకు రూ. 20 లక్షలు బీఆర్ఎస్ పార్టీ తరఫున అందజేయడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో సర్ ప్రక్రియ పై అధికారులు తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని ఆరోపించారు.

## బహ్మపురి ఆధ్వర్యంలో హరీష్ కుమార్‌కు ఘన సన్మానం



**నిర్మల్ ప్రతినిధి, జులై 19 ( నినాదం):** నిర్మల్ కాంగ్రెస్ పార్టీ నూతన పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన ఆకుల హరీష్ కుమార్ ని బ్రహ్మపురికి చెందిన శ్రీ శివ మున్నూరు కాపు సంఘం సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షులు జాప నారాయణ, కార్యదర్శి మిర్యాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు నలిమేల పోశెట్టి, సంయుక్త కార్యదర్శి జాప అనిల్, కోశాధికారి జాప శ్రీకాంత్ పాటు సంఘ కార్యవర్గ సభ్యులు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆకుల హరీష్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుల హరీష్ కుమార్ తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన రవిని పరామర్శించిన బీఆర్ ఎస్ నాయకులు



**గూడూరు జులై19 (నినాదం ) :** గూడూరు మండలం పొనుగోడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోతరాజు చిన్న వీరయ్య పెద్ద కుమారుడు పోతరాజు రవి కొద్దిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది స్వగృహానికు వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకొని గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు. పోతరాజు రవికి బిఆర్ఎస్ పార్టీ తరఫున రూ 11000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు సీనియర్ నాయకులు వాంకుడోతు కటార్ సింగ్ గూడూరు టౌను అధ్యక్షులు చీదురు వెంకన్న మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం ప్రచార కార్యదర్శి భూక్య సురేష్ నాయక్ ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య .సీనియర్ నాయకులు సంపంగి రాములు ,గుగులోతు రామచందర్ ,దోమ వెంకన్న ,మాజీ సర్పంచ్ ముదురు బిక్షపతి ,సీనియర్ నాయకులు బెజ్జం రమేష్ పోతరాజు చిన్న వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సోమవారం । తెలంగాణ
20 జులై 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఆటో జేఏసీ పెద్దపల్లి జిల్లా అత్యవసర సమావేశం విజయవంతం....
### ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర నాయకులు....




**పెద్దపల్లి రూరల్,జూలై19(నినాదం):** జిల్లా అడహాక్ కమిటీని నియమించడం జరిగింది. పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గా ఎనగందుల నాంపల్లి,జిల్లా కో కన్వీనర్ గా ఎస్కే జబ్బర్, రామగుండం నియోజకవర్గ కన్వీనర్ గా ఎండి గౌస్,కో కన్వీనర్ గా మడిపెద్ద రమేష్,మంతిని నియోజకవర్గ కన్వీనర్ గా మట్ట నరసయ్య,పెద్దపల్లి నియోజకవర్గ కన్వీనర్ గా యాదగిరి శంకర్, తదితరులను నియమించడం జరిగింది.ఇటీ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి రాజు, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి,రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ కుమార్, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మద్దేల రాజేందర్,రాష్ట్రప్రధాన కార్యదర్శి బుగూడాల సాయిలు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐబి చారి నాయకులు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్,నాగేశ్వరరావు కాసిపేట రాజయ్య,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచులు ఆర్థిక సహాయం



**గుండాల, జూలై 19 (నినాదం):** మండలంలోని రేగులగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ అచ్చి ఇటీవల ఆకస్మికంగా మృతిచెందడంతో ఆమె కుటుంబానికి శంభునిగూడెం సర్పంచ్ ఈసం.సుమలత, శెట్టిపల్లి సర్పంచ్ డిల్లీ.వసంతరావు ఆదివారం 8,500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, నిరుపేద కుటుంబానికి చెందిన గుగులోత్ అచ్చి మృతితో వారి కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అంత్యక్రియల నిర్వహణకు చేయూతగా ఈ ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ప్రజలకు కష్టసమయంలో అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు.రెండు గ్రామపంచాయతీల పరిధిలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించి, తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పొంబోయిన ముత్తయ్య, ఈసం రాజబాబు, ఈసం వెంకన్న, ఈసం ప్రభాకర్, కల్తీ వసంతరావు, పొడుగు కృష్ణ, వాంకుడొత్ నరేష్, బొర్రా ప్రసాద్, బొర్రా వీరస్వామి, కల్తీ సురేష్, పూనెం వెంకన్న, వాంకుడొత్ రమేష్, పొడుగు రవి, ఈసం భాస్కర్, సమ్మయ్య, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

### తుర్రవారిగూడెంకు క్రీడా ప్రాంగణం
## మంజూరు చేయాలని మంత్రికి వినతి



**అశ్వాపురం, జూలై 19(నినాదం):** అశ్వాపురం మండల పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ఉ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తుర్రవారిగూడెం గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ యువత క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు తుర్రవారిగూడెం పంచాయతీలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంజా జాను, ఉపసర్పంచ్ ధరావత్ హర్ష నాయక్, గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న అధికారులపై
## దాడులు ఆందోళనకరం: జేఎఫ్ఓఏ



**అశ్వాపురం, జూలై 19(నినాదం):** అశ్వాపురం మండలం,మనుబోతులపాడు రిజర్వ్ ఫారెస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న అటవీ అధికారులపై జరిగిన దాడిని జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ (జేఎఫ్ఓఏ), మణుగూరు యూనిట్ తీవ్రంగా ఖండించింది. ఆదివారం అశ్వాపురంలో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ మణుగూరు యూనిట్ అధ్యక్షుడు వి. గోవింద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు.సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. మనుబోతులపాడు రిజర్వ్ ఫారెస్ట్‌లో అటవీ అభివృద్ధి పనులు చేపడుతున్న సమయంలో కొందరు గొత్తికోయలు గుంపుగా వచ్చి ఫారెస్ట్ అధికారుల విధులకు ఆటంకం కలిగించారని పేర్కొన్నారు. జేసీబీ పనులను అడ్డుకోవడంతో పాటు అధికారులతో వాగ్వాదానికి దిగడం, అనంతరం భౌతిక దాడులకు పాల్పడడం అత్యంత ఖండనీయమని అన్నారు. అలాగే, సంఘటన అనంతరం ఫారెస్ట్ అధికారులపైనే తప్పుడు ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారం చేయడం, కొంతమంది సోషల్ మీడియా వేదికలు మరియు ఇతర మాధ్యమాల్లో అధికారులను ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న అధికారుల ప్రతిష్ఠకు భంగం కలిగించే ఇటువంటి చర్యలు సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధులు నిర్వర్తిస్తున్న అటవీ అధికారుల భద్రతకు భంగం కలిగించే వ్యక్తులపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే తప్పుడు ప్రచారం చేసి అధికారుల మనోధైర్యాన్ని దెబ్బతీసే వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ మణుగూరు యూనిట్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ సమావేశంలో జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ మణుగూరు యూనిట్ అధ్యక్షుడు లిలివి. గోవింద్‌లిలి, ఉపాధ్యక్షులు పద్దం ఎర్రయ్య, బి. భీమ్‌చంద్, కార్యదర్శి జి. బాబురావు, అలాగే అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మిన భూమి పై, ఆరోపణల వివాదం.
### కేసు నమోదు రిమాండ్ తరలింపు.

**చేవెళ్ల,జూలై 19 (నినాదం ):** అమ్ముకున్న భూములపై వివాదం సృష్టించిన వారసులపై కేసు నమోదు అయిన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు అయింది. చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల పరిధిలోని పెద్ద మంగళవారం గ్రామంలోని, సర్వేనెంబర్ 212 లో ఆరెకరాల భూ వివాదంలో, చదువు గండయ్య వారసులపై. కొనుగోలుదారు శ్రీనివాస్ రాజు మొయినాబాద్ పోలీస్ స్టేషన్లు ఫిర్యాదు చేశారు.. అక్రమంగా తన భూమిలోకి ప్రవేశించి 50 లక్షలు డిమాండ్ చేసి, బెదిరింపులకు పాల్పడిన నేరారోపణలతో, క్రైమ్ నెంబర్ 3652026 ద్వారా,U/s 329(3),308(5),r/w 3(5) శీట దీమీ క్రింద చిల్కూరి గ్రామానికి చెందిన చదువు కిష్టయ్య, చదువు సుభాష్ తదితరులపై కేసు నమోదు చేసి విచారిస్తున్న మొయినాబాద్ పోలీసులు తెలిపారు..

**నిందితులను అరెస్ట్ చేసి రిమాండుకి తరలింపు**

ముప్పై ఏళ్లక్రితం భూములు అమ్మేసుకొని, చనిపోయిన వ్యక్తి వచ్చి రిజిస్ట్రేషన్ ఎలా చేశాడంటూ కొత్త నాటకానికి తెరలేపుతూ మొయినాబాద్ ఎమ్మార్వో గౌతమ్ కుమార్ పై కరపత్రాలతో దుష్ప్రచారం చేసిన చదువు గండయ్య కుటుంబ సభ్యులు తప్పుడు పత్రాలతో మీడియాలో రచ్చ చేసిన అడ్వకేట్ విక్రమ్ దేవ్ వ్యవహారంపై, అతనికి సహకరించిన వ్యక్తుల పాత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు...

# భక్తి తరంగాల మధ్య జగన్నాథ రథయాత్ర:
## తెల్లాపూర్‌లో కనులపండువగా ఆధ్యాత్మిక వేడుక

**రామచంద్రపురం, జూలై 19 (నినాదం):** రామచంద్రపురం మండల పరిధిలోని తెల్లాపూర్ ప్రాంతం శనివారం రాత్రి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. స్థానిక టెనా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. హనుమాన్ ఆలయం వద్ద ప్రారంభమైన ఈ రథయాత్ర, గోపన్నపల్లి మరియు రాజపుష్ప కూడలి మీదుగా ఏలియన్స్ స్పేస్ స్టేషన్ వరకు భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మాట్లాడుతూ, "సనాతన ధర్మ సంస్కృతిని, ఆధ్యాత్మికతను ప్రతిబింబించే ఇలాంటి రథయాత్రలు నిర్వహించడం ఎంతో అభినందనీయం. జగన్నాథుని ఆశీస్సులతో ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) అంజిరెడ్డి మరియు సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు పాల్గొని, భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తుల హరినామ సంకీర్తనలు, భజనలు, సాంప్రదాయ నృత్యాలతో నగరం భక్తిరసంలో మునిగిపో యింది. రథయాత్రను విజయవంతంగా నిర్వహించిన టెనా కమిటీ సభ్యులు, అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తో పాటు ఇతర ముఖ్య అతిథులను వేదికపై శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. చివరగా భక్తులకు మహాప్రసాద వితరణ చేపట్టారు.





# పిండిప్రోలు హత్యా ఉదంతం
## మృతురాలి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**తిరుమలాయపాలెం జూలై 19 ( నినాదం)** తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న దారుణ హత్య ఉదాంతం పై స్థానిక శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నగల కోసం వృద్ధురాలైన సుగుణమ్మను దొంగలు అత్యంత ఘోరంగా గొంతుకోసి హత్య చేసిన విషయం తెలిసిందే.

ఆదివారం పిండిప్రోలు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మృతురాలి నివాసానికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె భర్త చెన్నా జనార్ధన్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామంలో స్థానిక ప్రజలతో మరియు నాయకులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను, అక్కడి భయాందోళనలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

**పోలీస్ కమిషనర్‌కు నిన్ననే లేఖ:**



ఈ ఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నిన్నటి రోజునే (శనివారం) ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ కి అధికారికంగా లేఖ రాశారు. పిండిప్రోలు తన సొంత గ్రామం అయినందున, ఈ దారుణ ఘటనతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి తక్షణమే ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి, నిందితులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని సీపీ ని కోరారు. ఇలాంటి ఘోరాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండేందుకు గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి పూట పెట్రోలింగ్‌ను తీవ్రతరం చేయాలని, ఆయన



లేఖ ద్వారా డిమాండ్ చేశారు. నిందితులకు కఠినమైన శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చామకూరి రాజ్ కుమార్, గ్రామ పెద్దలు చామకూరి వెంకన్న, చామకూరి సునీల్ చిట్టి, చామకూరి కిరణ్, వార్డ్ నెంబర్ పసలది ముత్తయ్య, చామకూరి కృష్ణయ్య , ఊడుగుల బిక్షం, టిఆర్ఎస్ మండల నాయకులు బిల్లగిరి ధనంజయ, బి ఆర్ ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు గుంటి పుల్లయ్య బిల్లగిరి వెంకటేశ్వర్లు పగిడిపల్లి బాబు వంగూరి బాబు ఏళ్లే కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూర్తికాని రోడ్డుకు రిబ్బన్ కట్.. ఇదేనా ప్రజాపాలన..?
### శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలే తప్ప ప్రజలకు ప్రయోజనం ఎక్కడ..?
### పోడు భూముల పట్టాల హామీ ఏమైంది..? అశ్వాపురం మాజీ ఉప సర్పంచ్ భూక్య చందూలాల్

**అశ్వాపురం, జూలై 19(నినాదం):** అశ్వాపురం--మొండికుంట బీటీ రహదారి పూర్తిగా నిర్మాణం పూర్తి కాకముందే ప్రారంభోత్సవం నిర్వహించడం ఆశ్చర్యకరమని, ఇది "ప్రపంచంలో ఏడో వింత"గా భావించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అశ్వాపురం మాజీ ఉపసర్పంచ్ భూక్యా చందులాల్ విమర్శించారు. ఆదివారం అశ్వాపురంలో విలేకరులతో మాట్లాడుతూ, అశ్వాపురం నుంచి మొండికుంట వరకు గొందిగూడెం మీదుగా నిర్మిస్తున్న రహదారి పనులు ఇంకా పూర్తికాకపోయినా హడావుడిగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఆరోపించారు. ఇదేనా ప్రజాపాలన



అని ప్రశ్నించారు. ఇటీవల సీతారామ ప్రాజెక్టు పరిధిలోని సీతమ్మ బ్యారేజ్‌ను రాష్ట్రంలోని ముగ్గురు మంత్రులు సందర్శించిన సందర్భంగా ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని, ఆ పరిస్థితిని కప్పిపుచ్చేందుకే వరుస పర్యటనలు నిర్వహిస్తున్నారనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ పర్యటనల వల్ల మండల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని విమర్శించారు. మారెళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని ఎప్పుడు పూర్తి చేస్తారు, మండలంలోని చెరువులకు ఎప్పటి నుంచి సాగునీరు అందిస్తారనే అంశాలపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని అన్నారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించడం తప్ప ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే నిర్ణయాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి మండలంలో పర్యటిస్తున్న సందర్భంగా మిగిలిన పోడు భూములకు పట్టాలు మంజూరు చేస్తామని గతంలో ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అలాగే నెల్లిపాక రెవెన్యూ పరిధిలోని రైతులు నిషేధిత జాబితాలో ఉన్న భూముల కారణంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రజాధనంతో నిర్వహించే పర్యటనలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని, కేవలం ప్రచార కార్యక్రమాలకే పరిమితం కాకూడదని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఈ సందర్భంగా భూక్యా చందులాల్ డిమాండ్ చేశారు.

## వరుణదేవుడు కరుణించాలని గ్రామదేవతలకు జలభిషేకం చేసిన తిప్పారెడ్డి గూడెం ప్రజలు...

**తిరుమలాయపాలెం జూలై 19 ( నినాదం):** తిరుమలాయపాలెం మండలం లోని తిప్పారెడ్డిగూడెం గ్రామంలో వరుణదేవుడు కరుణించి సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ తిప్పారెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ మరియు పాలకమండలి ఆధ్వర్యంలో గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో జలాభిషేకం నిర్వహించారు.. గ్రామంలోని మహిళలు యువతులు తలలపై జల బిందెలను మోసుకుంటూ



బొడ్రా వద్దకు చేరి బొడ్రాయి మరియు ఊరి ముత్యాలమ్మ గుడి వద్ద దేవత విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించారు... మంచి వర్షాలు కురిసి వ్యవసాయం అభివృద్ధి చెందాలని, ప్రతి రైతు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ గారు, పాలక మండలి సభ్యులు, మరియు పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు..

# మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలి
### -జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పటల్ ఏర్పాటు చేయాలి: మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి రామయ్య డిమాండ్.

**ఖమ్మం, జులై 19(నినాదం):** ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ కింద ప్రతినెల కార్మికుల యొక్క వేతనాలు నుండి కటింగ్ అవుతున్న కార్మికులకు ఉపయోగపడటం లేదని ఈఎస్ఐ హాస్పిటల్ లేకపోవడం వల్ల కార్మికులు కార్మికులకు జబ్బులు వస్తే ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వేలాది రూపాయలు ఖర్చయితున్నాయని వారు ఉన్నారు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం) రాష్ట్ర కార్యదర్శి జి రామయ్య డిమాండ్ చేశారు. ఈరోజు (ఆదివారం) రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం నగర కమిటీ సమావేశం యూనియన్ నగర అధ్యక్షులు దున్న గురవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జి రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తూ పిఆర్సి కమిటీల పేరిట కాలయాపన చేస్తూ కార్మికులను వంచిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల గురించి పట్టించుకోవటం లేదని వారు ఆరోపించారు నిత్యం ప్రజల




ఆరోగ్యాన్ని కాపాడే మున్సిపల్ కార్మికుల యొక్క కుటుంబాల గురించి పట్టించుకోవటం లేదని వారు ఆరోపించారు పిఆర్సి కమిటీ పేర కాలం గడుపుతున్నారని కావున పిఆర్సి కమిటీని వెంటనే అమలు చేసి మున్సిపల్ కార్మికులకు జీతాలు వెంటనే పెంచాలని, డైలీ కార్మికులకు కాంటాక్ట్ కార్మికుల లాగానే పని చేస్తుంటే జీతాల ఎల్ల అధికారులు తేడాలు చూపించడం సరైనది కాదని వారికి కూడా పీఎఫ్ ఈఎస్ఐ వర్తింపచేయాలని వారు డిమాండ్ చేశారు. వందలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులు ఖమ్మం నగరంలో వివిధ సెక్టార్లలో పనిచేస్తున్నారు. వీరికి ఈఎస్ఐ హాస్పిటల్ జిల్లా కేంద్రంలో తాత్కాలికంగా ఏర్పాటు చేశారే తప్ప కార్మికులకి ఎటువంటి ప్రయోజనం లేదు దానిలో కార్మికులకు కావలసిన మందులు లేకపోవడం వల్ల వైద్యానికి దూరం అవుతున్నారని వారు అన్నారు, జిల్లా పార్లమెంటు సభ్యులు మరియు మంత్రులు జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ (ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్) హాస్పటల్ ఏర్పాటు చేయాలని వారు కోరారు, నిత్యవసర సరుకుల ధరలు ఒకపక్క విపరీతంగా పెరిగిపోయి వస్తున్న వేతనాలే సరిపోని స్థితిలో కార్మికులు కొట్టుమిట్టాడు తున్నారు కావున మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు 26 వేల రూపాయలు డైలీ వేజ్ మీద పనిచేస్తున్న కార్మికులకు కూడా 26 వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు, ఈ సమావేశంలో టి యు సి ఐ ఏరియా కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ఉపాధ్యక్షులు కిన్నెర నారాయణ, నగర నాయకులు కాంతయ్య, యాదమ్మ, రాము, సైదులు, రవి, బాబు, శ్రీనివాసరావు, సుధాకర్, అనిల్, వెంకటేశ్వర్లు, గోగుల వెంకన్న, యుగంధర్, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం అల్లాహ్‌కు వేడుక.....
### సుల్తానాబాద్‌లో ముస్లిం సోదరుల ప్రత్యేక నమాజ్...



**సుల్తానాబాద్, జూలై 19 (నినాదం):** సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ సుల్తానాబాద్ లో ముస్లిం సోదరులు ఆదివారం ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. వరుణుడు కరుణించి పంటలు బాగా పండాలని, రైతుల కష్టాలు తొలగాలని, మూగజీవాలకు మేత, తాగునీరు సమృద్ధిగా లభించాలని అల్లాహ్‌ను వేడుకున్నారు. ప్రజలం దరికీ శాంతి, సుభిక్షం చేకూరేలా మంచి వర్షాలు కురిపించాలని ప్రార్థించారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ముస్లిం సోద రులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో నమాజ్ నిర్వహించారు. రైతాంగ సంక్షేమం, ప్రజల శ్రేయ స్సు కోసం చేసిన ఈ ప్రార్థనలు స్థానికంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.

## చిన్నారి కుటుంబానికి బీఆర్ఎస్ అండ



**దుగ్గొండి (నర్సంపేట), జూలై 19(నినాదం):** నర్సంపేట మండలం గుంటూరుపల్లి గ్రామానికి చెందిన నమిండ్ల కర్ణాకర్ కుమారుడు అయాన్ ఇటీవల అకాల మరణం చెందడంతో బీఆర్ఎస్ గుంటూరుపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, తక్షణ సహాయంగా రూ. 4,000 నగదుతో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ కవిత--స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు శ్రీను, మాజీ ఎంపీటీసీ బండారి శ్రీలత--రమేష్, క్లస్టర్ ఇన్‌చార్జి, న్యాయవాది మోటూరి రవి, మండల నాయకుడు చుండు ప్రశాంత్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంగం శ్రీకాంత్, చుండు నవీన్, చిన్నపెల్లి పూర్ణకుమార్, పెండ్యాల శ్రీనివాస్, కోర్ర వాగ్య, రాంపాక నాగేష్, సదిరం స్వామి, అఖినపెల్లి ఎల్లస్వామి, మేకల పోశాలు, సొరపు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన జేసీబీని ప్రారంభించిన పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, జూలై 19(నినాదం):** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకపేట 7వ వార్డులోని శ్రీ వెంకటేశ్వర వేణుగోపాలస్వామి ఆలయం వద్ద కంటెస్టెడ్ కౌన్సిలర్ అభ్యర్థి మోతే తిరుపతి రెడ్డి నూతన జేసీబీని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీబీకి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం మోతే తిరుపతి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్, కౌన్సిలర్లు, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు, పట్టణ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, వార్డు అధ్యక్షులు, పార్టీ బాధ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.



**పాలేరు జులై 19( నినాదం)** వ్యవసాయ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంఘం జిల్లా నాయకులు కాశిబోయిన అయోధ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు...వ్యవసాయ కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా. వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లు లో వ్యవసాయ కార్మికుల కు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల చట్టం ను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నిత్యవసర సరుకులు ధరలు పెరిగినందున్న వ్యవసాయ కూలీల వేతనాలు కూడ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు మేకల బాబు, భూరుగుగడ్డ శ్రీను. గుంజి నాగరాజు, కందగట్ల సైదులు, మద్దెల కాళహస్తి, పామ్యేలు, తిరపతిరావు, బొడ్డ సుధాకర్, బుడిగ కృష్ణయ్య, పొటపింజర శ్రీకాంత్ గట్టిగుండ్ల దాసు తదితరులు పాల్గొన్నారు.

### రవీందర్‌రావును పరామర్శించిన
## అశోక్‌నగర్ నాయకులు



**దుగ్గొండి (నర్సంపేట), జూలై 19(నినాదం):** ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందిన బీఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎంపీపీ తక్కలపల్లి రవీందర్‌రావు సంపూర్ణ ఆరోగ్యంతో స్వగృహానికి చేరుకోవడంతో అశోక్‌నగర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆయనను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు రవీందర్‌రావు త్వరగా కోలుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజా సేవలో మరింత చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు. రవీందర్‌రావు నాయకులు, కార్యకర్తలు చూపిన ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు మచ్చ యాదగిరిరావు, రామసహాయం ఉపేందర్ రెడ్డి, గుడిపూడి నాగేశ్వరరావు, కాట్రావుల రమేష్, సోమనాథం, గోవిందు రాంబాబు, వట్టం రమేష్, గాలి దేవేందర్, నీలారపు రమేష్, ఉడుగుల రాజు యాదవ్, బసనబోయిన యాకయ్య, బసనబోయిన మల్లేశం, అంగిరేకుల నాగరాజ్, ఉడుగుల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం, తెలంగాణ
20 జులై 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## పలు కుటుంబాలను పరామర్శించిన పెద్ది





**దుగ్గొండి(ఖానాపూర్), జూలై 19(నినాదం):** ఖానాపూర్ మండలంలో ఇటీవల మరణించిన పలువురు కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అశోక్‌నగర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పుప్పాల దేవేందర్ ఇటీవల మృతి చెందగా, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చిన పెద్ది సుదర్శన్ రెడ్డి, "కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటు. ఆ బాధను ఎవరూ తీర్చలేరు. ఈ కష్ట సమయంలో మీ కుటుంబానికి నేను, పార్టీ నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం బుధారావుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చీమల వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెంకటయ్య పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన నాయకుడు. ఆయన సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యం కోల్పోకుండా ముందుకు సాగాలి. మీకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్, వైస్ ఎంపీపీ, సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న జర్నలిస్టు జగదీష్



**దుగ్గొండి(నర్సంపేట), జూలై 19(నినాదం):** రోడ్డుపై లభించిన రూ.1 లక్ష విలువైన చెక్కును యజమానికి సురక్షితంగా అందజేసి 99 టీవీ ప్రతినిధి ఎం. జగదీష్ నిజాయితీని చాటుకున్నారు. ఈ ఘటన నర్సంపేట పట్టణంలోని 25వ వార్డులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికంగా రోడ్డుపై చెక్కు కనిపించడంతో దానిని గుర్తించిన జగదీష్, వెంటనే స్థానికుల సహకారంతో చెక్కు ఎవరిదో ఆరా తీశారు. విచారణలో అది కొలువుల స్వామి కుటుంబానికి చెందినదిగా నిర్ధారించుకుని, వారి ఇంటికి వెళ్లి చెక్కును కుటుంబ సభ్యులకు అప్పగించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చెక్కును ఓ డబ్బాలో భద్రపరిచి ఉంచగా, ఆ డబ్బాను ఓ కోతి ఎత్తుకెళ్లింది. అనంతరం డబ్బా తెరుచుకోవడంతో అందులోని చెక్కు బయటకు పడిపోయింది. చెక్కు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే, జర్నలిస్టు జగదీష్ చొరవతో చెక్కు సురక్షితంగా తిరిగి అందడంతో వారు ఊపిరిపీల్చుకున్నారు. విలువైన చెక్కును ఎలాంటి స్వార్థం లేకుండా నిజాయితీతో తిరిగి అందించిన ఎం. జగదీష్‌ను బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు సైతం ఆయన నిజాయితీ, సామాజిక బాధ్యతను ప్రశంసిస్తూ, ఇటువంటి చర్యలు సమాజంలో మానవీయ విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన
## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**దుగ్గొండి(నర్సంపేట), జూలై 19(నినాదం):** నర్సంపేట పట్టణానికి చెందిన నందిని పైప్స్ డీలర్ నల్ల లక్ష్మారెడ్డి కుమార్తెలు సాయి కృతిక, సాయి మన్వితల నూతన వస్త్ర--ఫల--పుష్పాలంకరణ (ఓడినింపుట) కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పెద్ది చిన్నారులు ఉన్నత విద్యాభ్యాసంతో పాటు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్, మాజీ ఎంపీపీలు, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుష్యంత్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**దుగ్గొండి (నర్సంపేట), జూలై 19 (నినాదం):** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ నర్సంపేట పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు రాయిడి దుష్యంత్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. దుష్యంత్ రెడ్డి నివాసానికి వెళ్లి పెద్ది ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలను పాటిస్తూ విశ్రాంతి తీసుకోవాలని, త్వరగా కోలుకుని తిరిగి ప్రజా, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడటం సంతోషకరమని పేర్కొంటూ ధైర్యంగా ఉండాలని సూచించారు. దుశ్యాంత్ రెడ్డి ని పరామర్శించిన వారిలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్, ఖానాపూర్ మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , కౌన్సిలర్లు, బీఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, వార్డు అధ్యక్షులు, యువజన విభాగం నాయకులు, ఉన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో
# ఘనంగా పూరి జగన్నాథ రథయాత్ర

వందలాదిగా హాజరైన భక్తులు





**కుత్బుల్లాపూర్, జూలై 19 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం పూరి జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహించారు. దేవస్థానము నుంచి జయదీపిక ఎస్టేట్స్ వరకు సాగిన ఈ రథయాత్రను దేవస్థాన ధర్మకర్త కొలను శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన భక్తులతో కలిసి రథయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో రథయాత్రలో పాల్గొని జగన్నాథ స్వామికి జయజయధ్వానాలు మధ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్నుల పండుగగా సాగిన శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రలో పాల్గొన్న భక్తులు పూరి జగన్నాథ్ ని దర్శించుకున్న రీతిలో తన్మయత్వం పొందారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన భక్తబృందం, ఆలయ ప్రధాన అర్చకులు బదరినారాయణాచార్యులు, వెంకటరమణాచార్యులు, వాసు వరగాని, ఏలూరి సత్య(నాని), రామచంద్రనాయక్, లక్మణ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ నియోజకవర్గ అభివృద్ధిపై
# బహిరంగ చర్చకు సిద్ధమా?

మాజీ ఎమ్మెల్యే కు సవాల్ విసిరిన రాష్ట్ర టాడి
కార్పొరేషన్ సొసైటీ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్



**అమరచింత, జూలై 19, (నినాదం):** మక్తల్ నియోజకవర్గం అభివృద్ధిపై సోషల్ పాఠశాలకు మీడియా వేదికగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్న మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమని రాష్ట్ర దాడి కార్పొరేషన్ సొసైటీ వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్ సవాల్ విసిరారు. ఆదివారం ఆయన అమరచింత పట్టణంలో స్థానిక విలేకరులతో గత మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసే నియోజకవర్గం లో ఏం అభివృద్ధి పనులు చేశావో మీడియా సాక్షిగా చర్చకు రావాలన్నారు రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిడి శ్రీహరి పదవి చేపట్టిన రెండున్నర సంవత్సరాలలోనే 1400 కోట్ల అభివృద్ధి పనులు ఆధారాలతో సహా చూపిస్తామన్నారు. 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసి ఏమి అభివృద్ధి చేశావో ప్రజల ముందు ఉంచాలన్నారు. మక్తల్ లోని సంఘం బండ రాయిని తొలగించకుండా రైతుల ఉసురుపోసుకున్నావని ఆరోపించారు. సంగం బండ రాయిని తొలగించి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించామని గుర్తు చేశారు. మక్తల్ మాగనూరు కృష్ణ మండలాల్లో రూ,270 కోట్లతో బీటీ రోడ్లు వేస్తున్నామని గుర్తు చేశారు. రాయచూరు గద్వాల పరిసర ప్రాంతాల కనెక్టివిటీ కోసం ఆత్మకూరు మండలంలోని జూరాల వద్ద 126 కోట్ల రూపాయలతో బీడ్జి నిర్మిస్తున్నామని ఇది మాజీ ఎమ్మెల్యే కు కనపడదా అని ప్రశ్నించారు. 15 సంవత్సరాల అనుభవమున్న మాజీ ఎమ్మెల్యే ఈనాడు అసెంబ్లీలో మక్తల్ నియోజకవర్గ సమస్యలపై మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. అమరచింత ఆత్మకూర్ ఉమ్మడి మండలాల్లో కోట్ల రూపాయలు విచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అమరచింత మండలంలోని ధర్మపురం నందిమల్ల గ్రామాలకు నాలుగు కోట్ల రూపాయలతో బీటీ రోడ్లు వేశామన్నారు. పాఠశాల అదనపు గదుల కోసం 60 లక్షలు, చంద్రగడు లిఫ్ట్ మరమ్మత్తుల కోసం 8 కోట్ల రూపాయలు వెచ్చించామని అన్నారు. ఉమ్మడి మండలాల్లో అభివృద్ధి కన్నులకు కట్టినట్లు కనిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే కు మాత్రం కనపడకపోవడం శోచనీయమన్నారు. అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వ సమీకృత భవనాల కోసం రూ,16 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి అన్నారు. ఉమ్మడి అమరచింత ఆత్మకూరు మున్సిపాలిటీలకు రూ,15 కోట్ల చొప్పున నిధులు వచ్చాయని గుర్తు చేశారు. అవసరమైతే అభివృద్ధికి సూచనలు ఇవ్వాలని సోషల్ మీడియా వేదికగా అబద్ధపు ప్రచారాలు చేసుకుంటున్న మాజీ ఎమ్మెల్యేకు రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి, మండల పట్టణ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి రవికాంత్ డిసిసి కార్యదర్శి ముదిరాజ్ రమేష్ మాజీ మండల పట్టణ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి అరుణ్ కుమార్, జింక రవి, సర్పంచ్ శివ, నాగల కడుమూరు జగన్ రెడ్డి, ధర్మపురం శ్రీనివాసులు, నరసింహులు గౌడ్, ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐవైఎఫ్ జిల్లా 3వ మహాసభలు




**చిలుకూరు జులై 19 (నినాదం) :** చిలుకూరు మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా 3వ మహాసభలు కస్తూరి అప్పారావు హాల్ లో నిర్వహించగా, పెద్ద ఎత్తున జెండాలు చేతబూని యువజన ప్రదర్శన చేసారు. ఈ మహాసభల సూచికంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల శ్రీనివాసరావు జెండాను ఎగురవేసి మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ లక్షలాది ఉద్యోగ అవకాశాలను కాలరాస్తుండగా, మరోవైపు కాంట్రాక్టీకరణ, ఔట్‌సోర్సింగ్, గిగ్ ఎకానమీ పేరుతో శాశ్వత ఉద్యోగాలనే అంతం చేసే కుట్ర జరుగుతోందన్నారు . చదివిన యువత ఉద్యోగాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే, పాలకులు మాత్రం ప్రచారాలతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ప్రభుత్వ విద్యా వైద్య రంగాల నిర్వీర్యం, కార్మిక హక్కుల హరణ వంటి సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సమాధానం చెప్పాలని సూర్యాపేట జిల్లాలో పరిశ్రమల కొరత, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం, యువత వలసలు, రైతు కుటుంబాల ఆర్థిక సంక్షోభం, ప్రభుత్వ కళాశాలలు హాస్టళ్లలో మౌలిక వసతుల లేమి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత, పెరుగుతున్న ప్రైవేట్ విద్యా వైద్య దోపిడీ యువత జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తున్నాయని యువతను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే రాజకీయాలకు సూర్యాపేట జిల్లా మహాసభ గట్టి హెచ్చరిక కావాలని ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా మహాసభ డిమాండ్ చేస్తోందన్నారు.అదే విధంగా సీపీఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి యువత కేవలం ఉద్యోగం సాధించడం మాత్రమే కాకుండా, సమాజాన్ని శాస్త్రీయ దృక్పథంతో అర్థం చేసుకునే సైద్ధాంతిక అవగాహన కూడా అత్యంత అవసరమని శాంతి, అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం అనే చూ్క్ఖీ సిద్ధాంతాన్ని యువతలో విస్తృతంగా తీసుకెళ్లి, ప్రజా సమస్యలపై చైతన్యం పెంపొందిస్తూ ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ మహాసభలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ్ళ ధనుంజయ నాయుడు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడెల్లి శ్రీకాంత్, లింగరాజు, సైదులు, వీరన్న, శ్రీను, బద్ధం కృష్ణా రెడ్డి, షేక్ సాహెబ్ అలీ, మండవ వెంకటేశ్వర్లు, లథీఫ్, వెంకటేశ్వర్లు, హనుమంత రావు, పిల్లుట్ల కనకయ్య, రేమిడల రాజు, ఆంజనేయులు లతో పాటు వివిధ మండలాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన
## బీజేపీ వరంగల్ ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్



**దుగ్గొండి(నర్సంపేట), జూలై 19(నినాదం):** పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన నల్ల చైతన్య--లక్ష్మరెడ్డి దంపతుల కుమార్తెలు సాయి కృతిక, సాయి మహన్వితల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారులు విద్య, విజ్ఞానాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు మధు, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, జూలూరి మనీష్, అచ్చ దయాకర్, విఘ్నేష్, విజయ్ సింగ్, నాగేంద్రబాబు, ఎర్ర రాజు, అబ్బురబోయిన రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి లేఔట్ జెడ్ పి హెచ్ ఎస్ లో "సర్"
## మెగా హెల్ప్ డెస్క్ ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, జూలై 19 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 276వ డివిజన్ ప్రగతి నగర్ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర రెడ్డి (తాతి రెడ్డి) అధ్యక్షతన వాసవి లేఔట్ జెడ్పిహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన "సర్" మెగా హెల్ప్ డెస్క్ క్యాంపును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ఏమైందిరా ప్రక్రియపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించడం, అవసరమైన సమాచారం అందించడం, నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలకు సహాయం చేయడం కోసం ఈ మెగా హెల్ప్ డెస్క్ క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. "సర్" కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి అర్హులైన ఓటరికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సాయి లేడీస్ టైలర్ ప్రారంభించిన
## మున్సిపల్ చైర్‌పర్సన్





**దుగ్గొండి(నర్సంపేట), జూలై 19(నినాదం):** నర్సంపేట పట్టణంలో చిలువేరు మాధవి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి లేడీస్ టైలర్ షాపును నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్, టీపీసీసీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, వారి వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీ సాయి లేడీస్ టైలర్ యాజమాన్యం పెండెం శ్రీలక్ష్మి రామానంద్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, మాంటిసోరి స్కూల్ చైర్మన్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్య గణేష్, చీకటి శివమణితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# నినాదం
# తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం
20 జులై
2026


## ప్రజలకు రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత పేటెంట్ కాంగ్రెస్ కే

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ప్రజలకు రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరాచేయటమే ప్రభుత్వ లక్ష్యం**

**ముత్యాలంపాడు క్రాస్ రోడ్ 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం**

**సింగరేణి అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం, గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందిలి**

**ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కార్యాచరణతో అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలి**



**ఇల్లందు,జులై 19,( నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇల్లందు మండలం రొంపేడు గ్రామంలో నూతనంగా 3కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా, టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద నూతనంగా నిర్మించిన 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అనంతరం టేకులపల్లి మండలంలోని కొయ్యగూడెం ఎమ్మెల్యే స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం పాల్గొని మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొట్టమొదటిసారి వ్యవసాయ రంగానికి రైతులకు ఉచిత విద్యుత్ అందజేసిన గ్రంథత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అదే తరహాలో పేద మధ్యతరగతి కుటుంబాలకు సైతం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించిన రాష్ట్రం తెలంగాణనని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఉచిత విద్యుత్తుల పేటెంట్ హక్కు కాంగ్రెస్ కి దక్కుతుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి, ప్రసారం, పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేస్తూ విద్యుత్ మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. కొత్త విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటు, విద్యుత్ లైన్ల ఆధునికీకరణ, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాల పెంపు వంటి కార్యక్రమాలను ప్రాధాన్యతతో అమలు చేస్తున్నట్లు తెలిపారు .

**రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి పాత్ర కీలకం..**

తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, ఉద్యోగుల సంక్షేమం, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బొగ్గు వనరుల వినియోగం కోసం ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. సింగరేణి ప్రాజెక్టుల ప్రభావిత నిర్వాసితులకు న్యాయం చేయడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. సింగరేణి కార్మికులతో పాటు విద్యుత్ రంగ సంస్థల ఉద్యోగుల భద్రత కోసం ప్రమాద బీమా పథకాలు అమలు చేస్తున్నామని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు.

**గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందిలి.....**

గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా విస్తృత కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పోడు భూముల హక్కులు పొందిన గిరిజన రైతుల వ్యవసాయాభివృద్ధి కోసం 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పథకం ద్వారా ఉచిత సౌర విద్యుత్, బోర్ బావులు, పంపు సెట్లు, డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పుల కారణంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ, ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా విద్యుత్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వైద్యరంగంలోని 108 అత్యవసర సేవల తరహాలో విద్యుత్ శాఖలో ప్రవేశపెట్టిన 'పవర్ అంబులెన్స్' సేవల ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు, అవసరమైన పరికరాలు, సాంకేతిక సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 165 పవర్ అంబులెన్స్‌లు ప్రజలకు సేవలందిస్తున్నట్లు వెల్లడించారు.

**ఎల్‌నినో ప్రభావంపై రైతుల వ్యవసాయఅధికారుల సూచనలు పాటించాలి**

మన రాష్ట్రంపై సైతం ఎల్ నినో ప్రభావం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు వ్యవసాయ శాఖ అధికారుల, సూచనలు పాటించాలన్నారు. అదేవిధంగా శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యం లో అన్ని శాఖలు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. తాగునీటి వనరుల పరిరక్షణ, వన్యప్రాణులకు నీటి లభ్యత, వ్యవసాయ రంగానికి అవసరమైన చర్యలు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించా రు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా, అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రొంపేడు, ముత్యాలంపాడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ఉపకేంద్రాల ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతమై, విద్యుత్ లోడ్ సమతుల్యం కావడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయంగా పనిచేస్తుందని అన్నారు . ఈ కార్యక్రమాల్లో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్) చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**డిప్యూటీ సీఎం కి జిల్లా కలెక్టర్ అంకిత్ ఘన స్వాగతం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ పుష్పగుచ్ఛమిచ్చి ఘన స్వాగతం పలికారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా
# ప్రతి కార్యకర్త పనిచేయాలి

చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట, జూలై 19 (నినాదం) :** తొగుట మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు పంది రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయడంలో కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. SIR కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ముందుందని, 100% పూర్తి చేయడమే లక్ష్యంగా పార్టీ నియమించిన బి ఎల్ ఏ లు పని చేయాలని ,ఈ నెల 30 లోపు పార్టీ శ్రేణులు క్రియాశీలకంగా పనిచేసి SIR ను విజయవంతం చేయాలని,రోజు వారి వివరాలు అందజేయాలని అన్నారు. గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తరించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఆయన అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ అమర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పంది రాజు మాట్లాడుతూ, మండలంలోని ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని, పార్టీ నాయకత్వం సూచించిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,జిల్లా జనరల్ సెక్రటరీ కూచి మహిపాల్ రెడ్డి,దీూా కో ఆర్డినేటర్ సోలిపేట ప్రసాద్ రెడ్డి,సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, సర్పంచ్ లు, రాంపురం రమేష్, లచ్చోల్ల రవీందర్, గొడుగు జయమ్మ నర్సింలు,ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు అమర్,ఉప సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రైతుల పొలాలు లాక్కుంటే చూస్తూ ఊరుకోం

పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హెచ్చరిక

**బహదూర్‌గూడ బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**రెండేళ్లలో మన ప్రభుత్వమే వస్తుంది.. రైతులకు పట్టాలిస్తాం**



**రాజేంద్రనగర్, జూలై 19 (నినాదం):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్‌గూడలో నిన్న జరిగిన ఘర్షణపై మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఆదివారం బాధితులను వారు స్వయంగా కలిసి పరామర్శించారు. బాధితులకు తాము పూర్తి అండగా ఉంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చా రు. అమాయక ప్రజలను నడిరోడ్డుపై పడేశారు బాధితులను పరామర్శించిన అనంతరం సబితా ఇంద్రారెడ్డిమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పట్టాలు ఇవ్వాలని భావించామని గుర్తు చేశారు. కానీ, నమ్మి ఓట్లేసి గెలిపించిన అమాయక ప్రజలను ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం తిండి, తిప్పలు లేకుండా నడిరోడ్డుపై కూర్చోబెట్టిందని మండిపడ్డారు. బుల్లెట్ రైలు కోసం రైతుల పొలాలు లాక్కోవాలా? రైతుల పొలాలు లాక్కుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. “బుల్లెట్ రైలు ప్రాజెక్టు కోసం 650 ఎకరాలు కావాలంటే మరెక్కడైనా తీసుకోవాలి కానీ, రైతుల పొట్ట కొట్టడం ఏంటి? రైతు లేనిదే మనం లేము, ప్రభుత్వాలు రైతుల కష్టాన్ని గుర్తించాలి.”

**రెండేళ్లలో మన ప్రభుత్వమే వస్తుంది.. పట్టాలిస్తాం!**

బాధిత రైతులు ఎవరూ ధైర్యం కోల్పోవద్దని, దిగులు పడాల్సిన అవసరం లేదని సబితా ఇంద్రరెడ్డి ధైర్యం చెప్పారు. రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో మళ్లీ తమ ప్రభుత్వమే (బీఆర్ఎస్) అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూతమ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే బాధిత రైతులకు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పట్టాలు అందజేస్తానని ప్రజల సమక్షంలో ఆయన మాట ఇచ్చారు. రైతులకు అన్యాయం జరుగుతుందంటే ఎంత దూరమైనా వెళ్తామని, బాధితులకు తాను, సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎల్లప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కాళీమాత బోనాలు



**మంచిర్యాల, జులై19(నినాదం):** తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో గోపాలవాడ లోని శ్రీ కాళీమాత అష్ట కాలభైరవ గణపతి దేవాలయంలో అఘోర రఘు స్వామి ఆశీస్సులతో బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాళీమాత అమ్మవారికి జిల్లా వ్యాప్తంగా ఉన్న కుమ్మరి కులస్తులు భక్తి శ్రద్ధలతో 51 బోనాలు మరియు కార్పొరేటర్ నల్ల శంకర్ ఫలహారం బండి సమర్పించారు. మహిళలు అధిక సంఖ్యలో బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. గోపాలవాడలోని హనుమాన్ ఆలయం నుండి కాళీ మాత ఆలయం వరకు పోతురాజుల విన్యాసాలు, శివశక్తుల పూనకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుమ్మర్లు భక్తి శ్రద్ధలతో, డప్పు సప్పుళ్లు, డీజే మోతలతో,పోతురాజుల ఆట పాటల మధ్య బోనం కుండల తో వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని తొలి నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షురాలు సురేఖ, కుమ్మరి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ మంచిర్యాల కార్పొరేషన్ వైస్ చైర్మన్ సల్ల రమ్య మహేష్ కార్పొరేటర్లు పూదరి. తిరుపతి,ప్రభాకర్,, కంకణాల రోజా – శ్యామ్, గాండ్ల. సత్యమ్మ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వద్దే రాజమౌళి కాంగ్రెస్ పార్టీ నాయకులు రామగి రి బానేష్, ఆలయ ధర్మకర్తలు పెంట. తిరుపతి , అర్కాల. విజయ కుమ్మర సంఘం నాయకులు శాలిగంటి రమేష్ నాగపూరి ప్రసాద్ ఇజ్జగిరి రామస్వామి ఇజ్జగిరి తిరుపతి కొత్తపెల్లి శీను సతీష్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

దర్శనం దేవేందర్







**నిర్మల్ ప్రతినిధి, జూలై 19 (నినాదం):** ఆదివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో TRTF నిర్మల్ జిల్లా శాఖ తరఫున అనేక విషయాలను రాష్ట్ర కార్యవర్గం ముందుకు తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కార్యవర్గం కృషి చేయాలని కోరడం జరిగింది. ప్రభుత్వం ప్రకటించిన ఇన్సూరెన్స్, యాక్సిడెంట్ మరణానికే కాకుండా, సహజ మరణానికి కూడా అమలు చేయాలని, ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ప్రారంభ సమయాన్ని 9:30 కు మార్చాలి. పెండింగ్ జిపిఎఫ్, సిపిఎస్ బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలి. కేజీబీవీ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు అలాగే కంప్యూటర్ ఆపరేటర్ల కు సంబంధించిన సమస్య లు తీర్చాలి. వారి వేతనాన్ని పెంచాలి. SGT లకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి. అదిలాబాద్ జిల్లా రాజధాని ప్రాంతానికి దూరంగా ఉంది కావున, వైద్య పరంగా ఏమైనా ఎమర్జెన్సీ ఉంటే తక్కువ సమయంలో ఆస్పత్రులకు చేరుకొని అవకాశం ఉన్న మహారాష్ట్ర ఇతర రాష్ట్రీయలకు సంబంధించిన ఆస్పత్రిలను కూడా ఈహెచ్ఎస్ పథకంలో చేర్చాలని విన్నవించడం జరిగింది. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి. గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి. త్వరలో చేపట్టబోయే రేష్మలైజేషన్ ప్రక్రియలు జీవో నెంబర్ 25 ప్రకారం కాకుండా, ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పై అనేక రకాల సమస్యల ను రాష్ట్ర కార్యవర్గం ముందు ప్రస్తావించడం జరిగింది. గౌరవ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంటనే గౌరవ సీఎం గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శనం దేవేందర్ తో పాటు ఉమ్మడి జిల్లా నాయకులు చిలుక సతీష్ , కూరాడి చంద్రశేఖర్ మొదలకు వారు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లో రజక కుటుంబం పై దాడి

**ఫిర్యాదు చేసిన కేసు నమోదు చేయని పోలీసులు**

**న్యాయం చేయాలని బాధితులు వేడుకోలు**



**మంథని, జులై19( నినాదం) :** మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో రజక కుటుంబంపై దాడి చేసే సంఘటన కలకలం రేపింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటాపూర్ గ్రామానికి చెందిన రాసమల్ల రవి, రాజబాబులపై అదే గ్రామానికి చెందిన బండారి సంపత్, బండారి శ్రీనులు ఈనెల 6న ఒకేరోజు మూడు సార్లు దాడి చేశారని ఆదివారం బాధితులకు ప్రకటనలో తెలిపారు. ఈ దాడిలో రాసమళ్ళ రవి తలకు తీవ్ర గాయాలై ఆరు కుట్లు పడ్డాయి. రాజబాబుకు స్వల్ప గాయాలయ్యాయి. దాడి ఘటనపై ఈనెల 8న మంథని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని బాధితులు ఆరోపించారు. నిందితులు గ్రామంలో రౌడీయిజం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## వరుణ దేవుని కరుణ కోసం రైతుల ప్రత్యేక పూజలు

**బీచుపల్లి నుంచి పవిత్ర కృష్ణా జలాలు**

**తీసుకొచ్చి గ్రామ దేవతలకు అభిషేకాలు**



**గద్వాల ప్రతినిధి జూలై 19 (నినాదం):** వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుతూ అయిజ మండల పరిధిలోని యాపదిన్నె గ్రామ రైతులు శనివారం భక్తిశ్రద్ధలతో బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి బయలుదేరి రైతులు అక్కడ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ఆధ్యాత్మిక పూజలు నిర్వహించారు. అనంతరం పవిత్ర కృష్ణా నది జలాలను సేకరించి ఆదివారం యాపదిన్నె గ్రామానికి తీసుకువచ్చారు. అనంతరం రైతులు తీసుకువచ్చిన పవిత్ర కృష్ణా జలాలతో గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి, మహాశివుడు, శ్రీ చెన్నకేశవస్వామి, గ్రామదేవతలకు వైభవంగా అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజల్లో చేశారు. వ్యవసాయానికి అనుకూలంగా సమృద్ధిగా వర్షాలు కురిసి, చెరువులు, కుంటలు నిండి, పంటలు సమృద్ధిగా పండాలని వరుణ దేవునికి ప్రార్థనలు చేశారు. రైతుల కష్టానికి తగిన ఫలితం లభించాలని, గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నెలకొనాలని దేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## సంతోష్ నగర్ లో ఘరానా మోసం

**పేదలకు ప్లాట్లు అమ్మి.. ముఖం చాటేసిన ఘనుడు**

**పైసా పైసా కూడబెట్టి ప్లాట్లు కొంటె.. పత్తా లేకుండా పోయిన రియల్టర్**

**రెండు కోట్ల మేరకు నష్టపోయామని లబోదిబోమంటున్న బాధితులు**



**జవహర్ నగర్, జూలై 19 (నినాదం):** పైసా పైసా కూడబెట్టి పేదలు ప్లాట్లు కొంటే ఓ రియల్టర్ పత్తాలేకుండా పారిపోయిన ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సంతోష్ నగర్ లో ఆదివారం బాధితులు మీడియా తో మాట్లాడుతూ జవహర్ నగర్ సంతోష్ నగర్ లో నివసించే కనిగంటి వెంకటేష్ (42) అమాయక పేదలను ఆసరాగా చేసుకుని అక్రమంగా ప్లాట్లను అమ్ముతూ సొమ్ము చేసుకున్నాడు. అమ్మిన ప్లాట్లను చూపకుండా మరో చోటుకు మార్చుతూ కాలం వెలదీస్తూ వచ్చాడు. ప్లాట్లు చూపాలంటూ బాధితులు నిలదీయడంతో ఇస్తామంటూ నమ్మబల్కుతూ పేదలను నిండా ఉంచాడు. సుమారు రెండు కోట్ల మేరకు బాధితుల నుంచి వసూలు చేసి చక్కగా రాత్రికి రాత్రే కుటుంబ సభ్యులతో సహా పారిపోయాడని కన్నీటి పర్యంతమయ్యారు. పోలీస్ స్టేషన్ సమీపంలో చెన్నాపూర్ మల్కారం ప్రాంతాలలో అక్రమ లేఅవుట్లు వేస్తూ పేదలకు అమ్ముతూ భారీ మోసానికి పాల్పడ్డాడని తెలిపారు. ఒక్కరి వద్ద ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు వసూలు చేసి నోటరీలు చేశాడని పేర్కొన్నారు. వెంకటేష్ శనివారం రాత్రి గుర్తు తెలియని ప్రాంతానికి మకాం మార్చాడు. ప్రభుత్వం పట్టించుకోని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధితులు ప్రశాంత్, రేణుక, మంగమ్మ, భాగ్యలక్ష్మి, ప్రవల్లిక, అండాలు, స్వాతి ,లావణ్య, సత్తమ్మ, రేణుక, పద్మ, నవనీత, సులోచన కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాలు 100శాతం డిజిటలైజేషన్ అయ్యేలా చూసుకోవాలని

**అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించకుండా చూడాలి**

**ఎస్ఐఆర్ (సర్) పై బిఎల్ఓ లతో సమీక్ష సమావేశం**

**జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల, జులై19( నినాదం) :** ఎన్యుమరేషన్ ఫారాలు 100శాతం డిజిటలైజేషన్ అయ్యేలా చూసుకోవాలని, అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించకుండా చూడాలని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో నియోజకవర్గంలోని పలు మండలాల్లో జరుగుతున్న ప్రత్యేక ఇంటెన్సీ రివిజన్ ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్ఓ లతో సమీక్ష సమావేశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమురేషన్ పారాలను డిజిటలైజేషన్ అయ్యేవిధంగా బూతు స్థాయి నాయకులు బిఎల్ఓ లు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎన్యుమరేషన్ ఫారాలు 100శాతం డిజిటలైజేషన్ అయ్యేలా చూసుకోవాలని అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించబడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రజలకు ఏ అనుమానాలు ఇబ్బందులు ఎదురైనా బిఎల్ఓ లు పూర్తిస్థాయి బాధ్యత తీసుకొని వారికి సహకరించాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ అనేది భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) ఓటరు జాబితాలను క్షుణ్ణంగా సవరించి శుద్ధి చేయడానికి చేపట్టిన ఒక ప్రత్యేక సమగ్ర ప్రక్రియ అని డూప్లికేట్ నకిలీ మరణించిన ఓటర్ల పేర్లను తొలగించి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా చేర్చడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ ప్రక్రియ గురించి ప్రజలు తప్పక తెలుసుకోవాల్సిన ముఖ్యమైన విషయాలు గృహ ఆధారిత పరిశీలన (డోర్ టు డోర్ వెరిఫికేషన్ ) బూత్ లెవల్ అధికారులు బిఎల్ఓ ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను పరిశీలిస్తారని పెద్ద ఎత్తున జరిగే వలసలు జనాభా మార్పులను పరిగణలోకి తీసుకొని తప్పులు లేని పారదర్శకమైన ఓటర్ల జాబితాను తయారు చేయడం దీని ముఖ్య ఉద్దేశమని ఓటర్లు తమ వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో చెక్ చేసుకోవడం కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారాలు సమర్పించాలని కోరారు. ఈ సమావేశంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియ
## పారదర్శకంగా జరగాలి

**ఒక్క ఓటు కూడా పోకుండా చూడాల్సిన బాధ్యత బిఎల్ఓ లదే**

**జూమ్ మీటింగ్ లో ప్రణవ్**



**జమ్మికుంట, జులై 19 (నినాదం):** హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో సర్ పై జూమ్ కాల్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ .. ఈ సందర్భంగా కోఆర్డినేటర్లు, బిఎల్ఏలకు పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్ పై నిర్వహించిన మీటింగ్ లోహుజురాబాద్ నియోజకవర్గంలో ఓటు నమోదు ప్రక్రియ ఎలా అవుతుంది అని అడగడం జరిగింది అని దీని బట్టి చూస్తే పార్టీ ఎంత సిరియస్ గా ఉందో అర్థం చేసుకోవాలని దానికి అనుగుణంగా ఒక్క ఓటు కూడా ఓటరు కోల్పోకుండా చూడాలని,మ్యాపింగ్ అన్ మ్యాపింగ్ ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని కోరారు. క్షేత్ర స్థాయిలో తిరుగుతున్నప్పుడు ఏవైనా సమస్యలు వస్తే మా దృష్టికి తీసుకురావాలని కోరారు.

## వైభవంగా మడేలయ్య ఉత్సవ వేడుకలు



**మంథని, జులై19 (నినాదం) :** స్థానిక బొక్కల వాగులో పట్టణంలోని రజకులంతా తమ కులదైవమైన శ్రీ మడేలయ్య స్వామి ఉత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. తొలుత రజక వాడ నుంచి భక్తులంతా సామూహిక బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి పట్టణంలోని శ్రీ పెద్ద పోచక్క తల్లిని దర్శించుకొని బోనాలను సమర్పించారు. అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం శ్రీ కట్ట మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించారు ఆ తర్వాత బొక్కల వాగులోని శ్రీ మాడేలయ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రజకులు పాల్గొన్నారు.